


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 287 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 4 జూలై 2025 | పేజీలు : 12 | వెల : 2/-



# అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ

టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే

ప్రజలకు దగ్గరగా ఉన్న వారే నాకు దగ్గరగా ఉంటారు


కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు

**కుప్పం, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్**

ఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేటశారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటి ప్రచారం కార్యక్రమ నిర్వహణపై చంద్రబాబు కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. " పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అంతా పాలుపంచుకోవాలి, నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటి సారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం.. ఫలితం కూడా డబుల్ గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే, అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం - మిగతా2లో



## అప్పుడు జగన్ ముంచిది..... ఇప్పుడు కూటమిని ...?



**అమరావతి, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్**

కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు అంటూ రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలను ప్రారంభించారు కూటమి నేతలు. దీంతో కూటమి ఎమ్మెల్యేలు గ్రామాలలో తిరిగి ప్రభుత్వం గురించి పాజిటివ్గా ప్రచారం చేయడానికి సిద్ధమయ్యారు. కానీ ఈ కార్యక్రమంలో వారు వ్యవహరిస్తున్న తీరు చెబుతున్న మాటలను సైతం గమనిస్తే గతంలో జగన్ గడపగడపకు వైసిపి కార్యక్రమం నిర్వహించినటువంటి తంతే ఇప్పుడు గుర్తుకు వస్తున్నట్లు కనిపిస్తోందట ప్రజలకు. అప్పట్లో తమ పార్టీ నాయకులు అందరినీ కూడా ఇంటింటికి - మిగతా2లో

## ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం

- ఈవీఎంలపై ఉన్న టెక్నికల్ అనుమానాలపై ఈసీకి వివరించాం
- గత ఎన్నికల్లో చివరి గంటలో పోలింగ్ శాతంపై వివరణ కోరాం
- కేంద్ర ఎన్నికల సంఘం మమ్మల్ని ఆహ్వానించింది.
- వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి
- చివరి గంటలో పోలింగ్ శాతంపై చర్చ..




## పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం

- మంత్రి నిమ్మల రామానాయుడు
- "2014-19 మధ్య తెదేపా హయాంలో జలవనరుల శాఖ కింద రూ.70వేల కోట్లు ఖర్చు చేశాం
- పూర్తికాదు అనుకున్న పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం
- 2027 నాటికి ప్రాజెక్టు పూర్తిచేసేలా పనులు కొనసాగుతున్నాయి
- వరదల్లోనూ పోలవరం పనులు ఆగకుండా ముందస్తు ఏర్పాట్లు

# సాయి రెడ్డి రీఎంట్రీ

## జగన్ రెడ్డి పిలుపు

## వైసీపీలో కొత్త రాజకీయం



**అమరావతి, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్**

వైసీపీలో ఊహించని పరిణామం చోటు చేసుకోబోతుంది .. ఆ పార్టీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి గురించి పార్టీ ముఖ్య నేతల మధ్య ఆసక్తికర చర్చ నడుస్తుంది . ప్రధానంగా జగన్ లండన్ లో ఉన్న సమయంలో వైసీపీకి ... రాజకీయాలకు విజయసాయిరెడ్డి దండం పెట్టి పక్కకు వెళ్లిపోయారు .. ప్రధానంగా జగన్ వద్ద ఉన్న కోటరీ కారణంగానే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని సాయి రెడ్డి చెప్పుకొచ్చారు .. అలాగే ఆ తర్వాత లిక్కర్ స్కాం .. కాకినాడ పోర్ట్ విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు కూడా చేశారు .. అలాగే ఆ సమయంలో తాను జగన్ కు నష్టం చేసే విధంగా ఎక్కడ వ్యవహరించనని కూడా చెప్పుకొచ్చారు .. అయితే ఇప్పుడు తాజాగా సాయిరెడ్డి విషయంలో జగన్ ఓ సంచల నిర్ణయం తీసుకోబోతున్నట్టు తెలుస్తుంది .. విజయసాయి రెడ్డితో జగన్ తరుపు సందేశం వెళ్లిందని . త్వరలోనే సాయిరెడ్డి కీలక నిర్ణయం తీసుకోబో తున్నట్టు వార్తలు వస్తున్నాయి .. వైసీపీలో విజయసాయిరెడ్డి రీఎంట్రీ ఫిక్స్ అంటూ పార్టీలో గట్టిగా చర్చ కూడా జరుగుతుంది . వైయస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన సాయి రెడ్డి వైసీపీని వదిలి వెళ్లిపోయాక .. అలాగే రాజశేఖర్ రెడ్డి హయాంలోనే సాయి రెడ్డికి ఎంతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది . ఆ సమయంలోని - మిగతా2లో

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

- జైలు నుంచి విడుదలైన తర్వాత తొలిసారి
- టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితుడిగా వంశీ
- ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసిన పోలీసులు
- జైలు నుంచి విడుదల తర్వాత తొలిసారి జగన్‌తో భేటీ



# సాయి రెడ్డి రీఎంట్రీ

-మొదటిపేజీ తరువాయి

టీటీడీ బోర్డు నెంబర్ గా , ఓబిసి డైరెక్టర్గా కూడా వ్యవహరించారు .. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత జగన్ కు మద్దతుగా ఉంటూ .. జగన్ తో పాటు జైలుకు కూడా వెళ్లారు .. ఇలా వైసీపీలో క్రియాశీలకంగా మారారు .. అలాగే వైసిపి నుంచి తొలి రాజ్యసభ సభ్యుడిగా సాయిరెడ్డి ఢిల్లీ పెద్దలతో మంచి సంబంధాలు పెంచుకున్నారు . అలాగే వైసిపి ఢిల్లీ మధ్య సంధాన కర్తగా కూడా మారారు .. 2019 ఎన్నికల్లో విజయం తర్వాత కేంద్రం – ఏపీ మధ్య కీలకంగా ఆయన వ్యవహరించారు .
అయితే 2024 ఎన్నికల ఫలితాలు తర్వాత అంతా సీన్ మారి .. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో చోట చేసుకున్న పరిణామాలతో సాయిరెడ్డి కొంత మనస్థాపానికి లోనయ్యారు .. 2024 ఎన్నికల్లో నెల్లూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు విజయసాయి .. ఆ తర్వాత పార్టీలు తీసుకుంటూన్న నిర్ణయాలు సాయి రెడ్డికి అసలు నచ్చలేదు .. అలాగే జగన్ లండన్ లో ఉన్న సమయంలోనే పార్టీకి రాజకీయాలకు గుడ్ బాయ్ చెప్తున్నాడు సాయి రెడ్డి ప్రకటించారు .. ప్రధానంగా జగన్ కోటరీ కారణంగానే అంటూ ఆయన వైసీపీ జగన్ పై తీవ్ర విమర్శలు కూడా చేశారు .. ఇక తర్వాత విజయసాయిరెడ్డి కూటమిలో చేరుతున్నారని ప్రచారం కూడా వచ్చింది .. ప్రధానంగా బిజెపిలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు వార్తలు వచ్చాయి .. మద్యం స్కాం, కాకినాడ పోర్టుల విచారణకు హాజరైన సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఆ సమయంలో హాట్ టాపిక్ గా మారాయి .
ఇలా విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బాయ్ చెప్పి పార్టీ విరడం పైన జగన్ చేసిన వ్యాఖ్యలు కూడా ఆ సమయంలో కొంత వైరల్ గా మారాయి .. అయితే విజయ సాయి రెడ్డి వైసీపీ కోసం ఎంతో చేశారని . ఆయన సేవలు పార్టీకి అవసరమైన చర్చ పార్టీ నాయకుల్లో బాగా జరిగింది .. మారుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో సాయి రెడ్డి తిరిగి పార్టీలోకి వస్తే బాగుంటుందనే ప్రస్తావనకు జగన్ వద్ద ఓ ముఖ్య నేత కీలకంగా ప్రస్తావన చేసినట్టు తెలుస్తుంది .. అలాగే సాయి రెడ్డి పార్టీలోకి వస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ కూడా అతనితో అన్నట్టు కూడా తెలుస్తుంది .. దీంతో ఆయన సాయి రెడ్డితో చర్చించారని .. జగన్ పై తనకు ఎలాంటి వ్యతిరేకత లేదని సాయి రెడ్డి చెప్పినట్టు పార్టీ ముఖ్య నేతల్లో కూడా చర్చ నడుస్తుంది .. ఇక దీంతో అన్ని అనుకున్నట్టు జరిగితే త్వరలోనే విజయ్ సాయి రెడ్డి తిరిగి మళ్ళీ వైసీపీలో చేరడానికి రంగం రెడీ అవుతున్నట్టు పార్టీ నేతల నుంచి అందుతున్న సమాచారం .. అయితే ఈ విషయం పై అసలు సాయి రెడ్డి నిర్ణయం ఏంటి .. తిరిగి వైసీపీలోకి రీ ఎంట్రీ కి రెడీగా ఉన్నారా లేదా అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.

# బాలినేని ప్లాన్ ఏంటీ

**ఒంగోలు :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిపోయారు. అయితే తనకు పట్టున్న ఒంగోలు కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లను అయితే తనతో పాటు జనసేనలోకి తీసుకు వచ్చారు. అయితే మరికొందరు కీలక నేతలను పార్టీలోకి తీసుకు రావాలన్న ఆయన ఆలోచన మాత్రం కార్యరూపం దాల్చడం లేదని తెలిసింది. కానీ బాలినేని ఆలోచన వేరే విధంగా ఉందని అంటున్నారు. అందుకోసమే ఆయన మౌనంగా ఉన్నారని సమాచారం. బాలినేని శ్రీనివాసులు రెడ్డి జనసేనలోనే ఉండి వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. బాలినేని శ్రీనివాసులు రెడ్డి తిరిగి వైసీపీలో చేరేందుకు మాత్రం సుముఖంగా లేరు జనసేనలోనే ఉండి తిరిగి ఒంగోలు నియోజకవర్గం నుంచి 2029 ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారట. బాలినేని శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పటి నుంచే ప్రకాశం జిల్లాను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఉన్నారు. నాడు పీసీసీ చీఫ్ గా, తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కావడంతో ఆయన చెప్పిందే మాట.. చేసిందే శాసనం అన్నట్లు ఉండేది. నాటి నుంచి 2019 ఎన్నికల వరకూ బాలినేని శ్రీనివాసులు రెడ్డి చెప్పిన వారికే టిక్కెట్లు దక్కేవి. అందుకే బాలినేని అందరు నేతలతో టచ్ లో ఉంటారు. వారు కూడా బాలినేని ప్రాపకం కోసం పాకులాడేవారు. అలాంటిది 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత బాలినేని వైసీపీకి రాజీనామా చేయడం, తర్వాత జనసేనలో చేరిపోవడం ఆశ్చర్యానికి గురి చేశాయి.. 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తవుతుంది. ప్రస్తుతం ఉన్న రిజర్వ్ డ్ నియోజకవర్గాలు జనరల్ కు మారే అవకాశముంది. ప్రస్తుతం ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల జనార్థన్ కు బాలినేని శ్రీనివాసులు రెడ్డికి మధ్య



పొసగడం లేదు. బాలినేనిని దామచర్ల శత్రువుగానే చూస్తారు. ప్రత్యర్థిగానే పరిగణిస్తానని దామచర్లజనార్థన్ ఓపెన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. జనసేనలో ఉన్న కీలక నేతలు కూడా దామచర్ల జనార్థన్ వెంట ఉన్నారు. దామచర్ల జనార్థన్ సొంత ఊరు కొండపి నియోజకవర్గంలో ఉంది. కొండపి ప్రస్తుతం రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంది. అక్కడ మంత్రి స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ నియోజకవర్గంలో దామచర్ల కుటుంబానికి మంచిపట్టుంది.నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా కొండపి జనరల్ కేటగిరీగా మారితే దామచర్ల జనార్థన్ ను తెలుగుదేశం పార్టీ అక్కడకు పంపే అవకాశముంది. దామచర్ల జనార్థన్ కూడా తనకు ఒంగోలు కంటే కొండపి నియోజకవర్గం సేఫ్ అని ఖచ్చితంగా భావిస్తారని బాలినేని లెక్కలు వేసుకుంటున్నారు. అప్పుడు తాను ఒంగోలు నియోజకవర్గం నుంచి జనసేన నుంచి పోటీ చేస్తే ఖచ్చితంగా గెలుస్తానని బాలినేని శ్రీనివాసులు రెడ్డి భావిస్తున్నారు. అందుకే ప్రస్తుతానికి సైలెంట్ గాఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాన్ నుంచి సంకేతాలు రావడంతో ప్రస్తుతం హైదరాబాద్ నుంచి ఒంగోలుకు అప్పుడప్పుడు వచ్చి తన అనుచరులను కలసి చర్చించి వెళుతున్నారు.

# సిద్ధార్థ కౌశల్ రాజీనామా వెనుక

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ సిద్ధార్థ్ కౌశల్ స్వచ్ఛంద పదవి విరమణకు దరఖాస్తు చేశారు. యువ ఐపీఎస్ అధికారి అని కౌశల్ వీఆర్ఎస్ కు దరఖాస్తు చేయడంతో వైసీపీ నేతలు ప్రభుత్వ వేధింపుల కారణంగానే రాజీనామా చేస్తున్నట్లుగా ప్రచారం ప్రారంభించారు. దీంతో సిద్దర్థ కౌశల్ ఓ లేఖ విడుదల చేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలనే తన నిర్ణయం వ్యక్తిగత కారణాలు, దీర్ఘకాలిక లక్ష్యాలు, అలాగే కుటుంబ ప్రాధాన్యతల కారణంగా వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నాననిప్రకటించారు. వేధింపులు లేదా ఇతర బలవంతం కారణంగా తన రాజీనామా జరిగిందనే ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు, అలాంటి వాదనలను "నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి" అని ఆయన స్పష్టం చేశారు. సిద్ధార్థ కౌశల్ తన సర్వీసు విషయంలో సంతృప్తిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తన పదవీకాలాన్ని తన జీవితంలో "అత్యంత సంతృప్తికరమైన , సుసంపన్నమైన ప్రయాణం" అని పేర్కొన్నారు. సిద్ధార్థ కౌశల్ 2000 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన సర్వీసులో కేవలం పదిహేనేళ్లు మాత్రమే అయ్యాయి. కృష్ణ, ప్రకాశం వంటి పలు జిల్లాల్లో ఎస్పీగా పని చేస్తున్నారు. ప్రస్తుతం డీజీపీ ఆఫీసులో అడ్మిన్ ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత కూడా ఆయనకు పోస్టింగులు దక్కాయి. ఆయనపై ఎలాంటి



విచారణలు జరగడలేదు. ఆరోపణలు కూడా లేవు. టీడీపీ నేతలు కూడా ఆయనపై ఎలాంటి ఆరోపణలు చేయలేదు. అయితే వైఎస్ఆర్‌సీపీ హయాంలో పలువురు ఐపీఎస్ అధికారులు నిబంధనలను అతిక్రమించి.. టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారని,అలాంటి వారిని వదిలేది లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఏడాది నుంచి చాలా మంది ఐపీఎస్‌లకు పోస్టింగులు దక్కలేదు. ఇంటలిజెన్స్ చీఫ్ గా పని చేసిన సీతారామాంజనేయులు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. సినీ నటి జత్వానీ కేసులో పలువురు ఐపీఎస్‌లు జైలుకు వెళ్లాల్సి ఉండగా.. ప్రభుత్వం చూసీ చూడనట్లుగా వ్యవహరించడంతో వారు ప్రస్తుతానికి బయటే ఉన్నారు. అయితే వారికి పోస్టింగులు లభించలేదు. ఇలాంటి వారి జాబితాలో సిద్ధార్థ కౌశల్ ఎప్పుడూ లేరు. ఐపీఎస్ గా ఆంధ్రప్రదేశ్ లో పని చేయడం కన్నా.. ఢిల్లీలో కుటుంబంతో ఉండాలని.. ఆయన కుటుంబం ఒత్తిడి చేసినట్లుగా చెబుతున్నారు. కార్పొరేట్ సంస్థలో మంచి పోస్టింగ్ లభించడంతో ఆయన వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు, జూనియర్లకు, మరియు తనకు సేవ చేసే అవకాశం ఇచ్చిన ప్రతి పౌరుడికి కృతజ్ఞతలు తెలిపారు. తమ మద్దతుతోనే తాను ఈ స్థితికి చేరినట్టు పేర్కొన్నారు.ముందుకు సాగుతున్న తాను, సమాజానికి కొత్త రీతుల్లో సేవ చేయాలని, కృతజ్ఞత, స్పష్టత, దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని తన సంకల్పాన్ని తెలియజేశారు. సిద్ధార్థ కౌశల్ దాదాపు నెల రోజులుగా విధులకు హాజరుకావడం లేదు. గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్ జిల్లాల్లో ఎస్పీగా ఆయన కీలక బాధ్యుతలు నిర్వర్తించారు. వీఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఢిల్లీలో కార్పొరేట్ కంపెనీలో చేరాలని భావిస్తున్నట్టు టాక్.

## అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ

-మొదటిపేజీ తరువాయి

సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. హంద్రీ–నీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి." అని చంద్రబాబు చెప్పారు.

**టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి**

"ప్రజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి. టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5-6 శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం." అని టీడీపీ అధినేత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## అపుడు జగన్ ముంచిది.... ఇపుడు కూటమిని ..?

-మొదటిపేజీ తరువాయి

తిప్పి వైసిపి ప్రభుత్వం గురించి జగన్ గురించి ఎక్కువగా చెప్పించారు. ఇప్పుడు కూడా అటు కూటమి ప్రభుత్వం గురించి సీఎం చంద్రబాబు గురించి భజన చేస్తున్నారట. అప్పట్లో వైసీపీ పార్టీని ముంచింది ఇది అని.. ఈ వాస్తవాన్ని ఇప్పటి కూటమి ప్రభుత్వం గుర్తించకపోతే చాలా కష్టం అంటూ పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి సుపరిపాలనలో తొలి అడుగు అనే అంశం సీఎం చంద్రబాబుకి తాకిన ఒక అద్భుతమైన కాపీ పేస్ట్ కార్యక్రమం. గతంలో జగన్ చేపట్టిన గడపగడపకు వైసిపి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని అమలు చేశారు. అప్పట్లో ఆ కార్యక్రమం వారికి బాధ్యతతో కూడిన కార్యక్రమంగా భావించారు. ఎన్నికలలో కనిపించిన నాయకులు గెలిచిన తర్వాత మళ్ళీ ఐదేళ్లపాటు ప్రజల వద్దకు ఎందుకు రావడం లేదు అనే వాటికి రీసన్ గానే ఇలా జగన్ ప్రతి ఇంటికి ప్రతి ఎమ్మెల్యేలు వెళ్లి తీరాలి అంటూ కార్యక్రమాలను చేపట్టారు. ఎలా ఎన్నోసార్లు సమీక్షలు కూడా నిర్వహించారు. ముఖ్యంగా ఎమ్మెల్యేలు సైతం తిరుగుతున్నారో లేదో అని ఎప్పటికప్పుడు నివేదికలను కూడా తెచ్చుకునే వారట జగన్ వ్యక్తిగతంగా కూడా కొన్ని సందర్భాలలో వారిని హెచ్చరించారట. ఇప్పుడు మళ్లీ ఇదే కార్యక్రమాన్ని కాఫీ చేసి ఒకటో ఏడాది పూర్తికాగానే సుపరిపాలనలో మొదటి అడుగు అనే పేరుతో చంద్రబాబు అమలు చేశారు. అయితే ఇది చంద్రబాబును మాత్రమే పొగిడించుకోవాలని చేసినట్లుగా ఉందంట పలువురు నేతలు కామెంట్స్ చేస్తున్నారు. అప్పట్లో జగన్ గడపగడపకు వైసీపీ కార్యక్రమాల గురించి జగన్మోహన్ రెడ్డి గురించి ఎక్కువ భజన చేశారు. ఇప్పుడు కూటమి నేతలు కూడా అలాంటి పని చంద్రబాబు గురించి చేస్తున్నట్లు కనిపిస్తోందట. మరి ఇకనైనా ఇలాంటి విషయాలను జాగ్రత్తగా తీసుకుంటారేమో చూడాలి.

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ..

**అమరావతి, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కలిశారు. గన్నవరం టీడీపీ కార్యాలయం దాడి కేసులో ఐదు నెలలు జైలులో ఉన్న వంశీ బెయిల్‌పై విడుదలయ్యారు. జైలు జీవితం, కేసుల గురించి జగన్‌తో చర్చించినట్లు సమాచారం. వంశీపై నకిలీ పట్టాలు, భూ కబ్జా ఆరోపణలు ఉన్నాయి. సుప్రీంకోర్టు బెయిల్ రద్దుకు నిరాకరించడంతో ఆయన విడుదల సుగమం అయింది. విడుదలైన భర్తను చూసి వంశీ భార్య భావోద్వేగానికి లోనయ్యారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ గురువారం కలిశారు. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి సహా పలు కేసుల్లో ఐదు నెలలుగా జైలులో ఉన్న వంశీ.. జులై 2న బుధవారం బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. జగన్‌ను ఆయన నివాసంలో కుటుంబంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి వంశీ.. జైలు జీవితం, ఇతర విషయాలపై అధినేతతో చర్చించినట్లు సమాచారం. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వంశీని ఫిబ్రవరి 16న పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తరువాత ఆయనపై పలు కేసులు పెట్టారు. మొత్తం 11 కేసులు నమోదు కావడంతో 140 రోజులు జైలులో ఉన్నారు. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడితో పాటు నకిలీ ఇళ్ల పట్టాలు, భూముల కబ్జా వంటి ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఈ కేసుల కారణంగా ఆయన రిమాండ్ ఖైదీగా గత ఐదు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. జైలులో ఉన్న సమయంలో వంశీ చాలాసార్లు అనారోగ్యం పాలయ్యారు. శ్వాసకోస సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకున్నారు. వల్లభనేని వంశీకి ఐదు నెలల జైలు జీవితంలో నెల క్రితం రెండు కేసుల్లో బెయిల్ వచ్చింది. తాజాగా నకిలీ పట్టాల కేసులో నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో వంశీపై ఉన్న అన్ని కేసుల్లోనూ బెయిల్ రావడంతో ఆయన విడుదలకు మార్గం సుగమం అయ్యింది. విడుదలకు ముందు పలు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అక్రమ మైనింగ్ కేసులో వంశీకి హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టడంతో వల్లభనేని వంశీ విడుదలపై సందేహాలు నెలకొన్నాయి. అయితే, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బెయిల్‌ను రద్దు చేయడానికి సుప్రీంకోర్టు ఆసక్తి చూపలేదు. కానీ, ముందస్తు బెయిల్ విషయంలో హైకోర్టు తమ వాదనలను వినకుండా ఏకపక్షంగా వ్యవహరించిందని ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. రూ.195 కోట్ల అక్రమ మైనింగ్ జరిగిందని.. దీనికి సంబంధించి సీల్డ్ కవర్లో నివేదిక ఇస్తామని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో నివేదిక ఇచ్చిన తర్వాతే ముందస్తు బెయిల్ అంశాన్ని పరిశీలీస్తామని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. అనంతరం విచారణను జులై 16కు వాయిదా వేసింది. దీంతో వల్లభనేని వంశీ విడుదలకు ఆటంకం తొలగిపోయింది. ఇక, జైలు నుంచి దాదాపు 5 నెలల అనంతరం విడుదలైన భర్తను చూసి... వంశీ భార్య పంకజశ్రీ భావోద్వేగానికి గురయ్యారు.

## ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం

ఢిల్లీ: వైఎస్సార్‌సీపీ నేతల బృందం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసింది. ఈ సందర్భంగా గతంలో ఈవీఎంల పనితీరుపై ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ బృందం ఫిర్యాదు చేసింది. దీంతో, ఈ అంశాలపై వివరణ ఇచ్చేందుకు వైఎస్సార్‌సీపీని ఈసీ ఆహ్వానించింది. దీంతో, ఈసీ దృష్టికి పలు కీలక అంశాలను తీసుకెళ్లినట్టు పార్టీ నేతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్ష నేత మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ బెల్లాన్న చంద్రశేఖర్, పార్టీ నేత లోకేష్ రెడ్డిల బృందం గురువారం ఉదయం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో చివరి గంటల్లో అకస్మాత్తుగా పోలింగ్ శాతం పెరగడం, అసాధారణంగా ఓటర్లు పెరగడం తదితర అంశాలను ఈసీ దృష్టికి నేతల బృందం తీసుకెళ్లింది. అనంతరం, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ..' ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం. ఈవీఎంలపై ఉన్న టెక్నికల్ అనుమానాలపై ఈసీకి వివరించాం. గత ఎన్నికల్లో చివరి గంటలో పోలింగ్ శాతంపై వివరణ కోరాం. కేంద్ర ఎన్నికల సంఘం మమ్మల్ని ఆహ్వానించింది. ఓటర్ లిస్టు, పోలింగ్ సరళి తదితరంశాలపై చర్చలు జరిగాయి. 2024 ఎన్నికల్లో ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయి. వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో ఈవీఎంల ఓట్లకు, వీవీప్యాట్లను పోల్చి చూడాలని చెప్పాం. ఈవీఎంలలో బ్యాటరీలపైన కూడా సందేహాలు ఉన్నాయి. ఏపీలో సాయంత్రం 6 గంటల తర్వాత ఎక్కువ నియోజకవర్గాలలో పోలింగ్ శాతం పెరిగింది. ఆరు తర్వాత జరిగిన పోలింగ్‌లో దాదాపు 50 లక్షలు ఓట్లు పోలయ్యాయి. దీనిపై ఎంక్వైరీ చేయాలి. విజయనగరం పార్లమెంట్ ఎన్నికలలో ఈవీఎం ఓట్లు, వీవీప్యాట్ కంపారిజన్ చేయమని కోరాము. కానీ, వీవీప్యాట్ల కంపారిజన్ చేయమని ఈసీ తెగేసి చెప్పింది. సీసీ టీవీ ఫుటేజ్ విడుదల చేయాలని అడిగితే నిరాకరించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 4 జులై 2025




www.viswamvoice.com

# సింగయ్య భార్యను బెదిరించారు... చంద్రబాబు సీరియస్

**పార్టీ అధినేత జగన్ ను కలిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన సింగయ్య భార్య లూర్దు మేరి సంచలన ఆరోపణలు చేశారు**

**కుప్పం, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్ :**

వైసీపీ కార్యకర్త సింగయ్య మరణం రాజకీయంగా హీట్ పుట్టిస్తోంది. గత నెల 18న మాజీ సీఎం జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా గుంటూరు బైపాస్ లోని ఏటుకూరు వద్ద సింగయ్య అనే వ్యక్తి కారు కింద పడి మరణించిన విషయం తెలిసిందే. మాజీ సీఎం జగన్ పై పూలు జల్లేందుకు వెల్లిన సింగయ్య ఆయన కారు కింద పడి మరణించినట్లు ప్రభుత్వం వీడియోలు విడుదల చేసింది. దీనిపై తమకు అనుమానాలు ఉన్నట్లు మృతుడి భార్య లూర్ధా మేరి ప్రకటన చేశారు. అయితే ఆమె అలా మాట్లాడటానికి మాజీ సీఎం జగనే కారణమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య మరణించి దాదాపు 15 రోజులు గడుస్తున్నా, ఆయన మృతికి కారణమైన ప్రమాదంపై రాజకీయ రగడ కొనసాగుతూనే ఉంది. తొలుత ప్రభుత్వం విడుదల చేసిన వీడియోలు ఏఐ జనరేటడ్ వీడియోలు అని వైసీపీ సందేహం వ్యక్తం చేసింది. తాజాగా మృతుడి కుటుంబ సభ్యులతో మాజీ ముఖ్యమంత్రి జగన్ భేటీ అయ్యారు. తాడేపల్లిలో తన నివాసానికి బాధితులను రప్పించుకున్న జగన్ పరామర్శించారు. పార్టీ అధినేత జగన్ ను కలిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన సింగయ్య భార్య లూర్దు మేరి సంచలన ఆరోపణలు చేశారు. తన భర్త మరణంపై తనకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. మంత్రి లోకేశ్ మనుషులు తమ ఇంటికి వచ్చి తాము చెప్పమన్నట్లు చెప్పాలని ఒత్తిడి చేసినట్లు వెల్లడించారు. అంతేకాకుండా తాము జగన్అభిమానులమని, ఆయన తమకు అండగా ఉంటారని చెప్పారు. కారు కింద పడిన సింగయ్యకు చిన్నచిన్న గాయాలే తగిలాయని, అంబులెన్సులోనే ఏదో జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు. ఇక సింగయ్య భార్య వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. కుప్పం పర్యటనలో ఉన్న చంద్రబాబు గురువారం ఉదయం మీడియాతో మాట్లాడారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేయాలని చూస్తారా? అంటూ చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ఆరోపించారు. తప్పుడు ప్రచారాలు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేసి వెళ్తారా? అంటూ ప్రశ్నించారు. కంప చెట్లలో పడేసి వెళ్లారంటే మానవత్వం ఉందా? అని ప్రశ్నిస్తున్నా.. కనీస బాధ్యత లేకుండా ప్రవర్తిస్తారా? అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు.



# ఇంటింటికి టీడీపీ, వైసీపీ.. ఎక్కడ ఏం జరుగుతోంది?

**టీడీపీ చేపట్టిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో 'తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు.**

**అమరావతి, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రజల బాట పట్టాయి. ఎన్నికలు జరిగి ఏడాది కావడంతో ప్రభుత్వంలో ప్రధాన భాగస్వామి అయిన టీడీపీ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇదే సమయంలో విపక్ష వైసీపీ'రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ రెండు కార్యక్రమాల ద్వారా ఆయా పార్టీలు ఇంటింటికి వెళ్లాలనేది ముఖ్య ఉద్దేశం. ఏడాది విజయాలు చెప్పుకోవాలని టీడీపీ.. ఈ ఏడాదిలో హామీలు అమలు చేయలేదని వైసీపీ ప్రచారం చేయాలని నిర్ణయించాయి. సుమారు నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో తొలి మూడు రోజులు ఎలా జరిగింది? అన్న విషయమై ప్రజలు ఆరా తీస్తున్నారు.

టీడీపీ చేపట్టిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో 'తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. మంత్రి నారా లోకేశ్ తన నియోజకవర్గం పరిధిలోని తాడేపల్లిలో పర్యటించారు. అదేవిధంగా క్యాబినెట్ లో ఉన్న టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఈ కార్యక్రమాన్ని 2వ తేదీన ప్రారంభించారు. విదేశీ పర్యటనకు వెళ్లిన కొందరు ఎమ్మెల్యేలు తమ పర్యటనను రద్దు చేసుకుని నియోజకవర్గాలకు వచ్చి, 'తొలి అడుగు' నిర్వహించారు. ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించడంతోపాటు పెట్టుబడులు, ఉద్యోగాల సృష్టి, అభివృద్ధి పనులను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో రాత్రి 11 గంటల వరకు పర్యటించారు. అదేవిధంగా మంత్రి లోకేశ్ తాడేపల్లిలోని మహానాడు కాలనీలో ఇంటింటికి వెళ్లారు. ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు మహిళలు, పిల్లలు పోటీ పడ్డారు. మరోవైపు కూటమిలో భాగస్వామ్య పక్షాలైన బీజేపీ, జనసేన ఎక్కడ కూడా 'తొలి అడుగు' కార్యక్రమంలో కనిపించలేదు. ఇదే సమయంలో 'రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో' నిర్వహించాలని వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. గత నెల నిర్వహించిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో 'రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కింద వైసీపీ శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వివరించాలని సూచించారు. దీని కోసం ప్రత్యేక క్యూఆర్ కోడ్ ను రూపొందించి వైసీపీ శ్రేణులకు అందజేశారు. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చంద్రబాబు ఇచ్చిన హామీలు వస్తాయని, ప్రజలు ఏ విధంగా మోసపోయారో గుర్తు చేయొచ్చని తెలిపారు. ఐదు దశల్లో ఈ కార్యక్రమం నిర్వహించాల్సివుండగా, అధినేత జగన్ చెప్పినట్లు గ్రామస్థాయిలో ఎక్కడా ఈ కార్యక్రమం ప్రారంభించిన సూచనలు కనిపించలేదు. అధినేత జగన్ సైతం బుధవారం రోజంతా తాడేపల్లిలోని తన నివాసంలోనే గడిపారు. ఇక మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఎవరూ క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు వైసీపీ ప్రకటించలేదు. అయితే ఇదే సమయంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి సమావేశాలు మాత్రం నిర్వహిస్తున్నారు. అయితే టీడీపీ ఎమ్మెల్యేలు కన్నా ముందే ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల హామీలు గుర్తుచేయాలన్న అధినేత జగన్ ఆదేశాలు మాత్రం ఇంకా అమలు కాలేదు. అయితే కార్యక్రమ నిర్వహణకు నెల రోజుల వ్యవధి విధించడమే వైసీపీ శ్రేణులు ఇంకా కదలలేదని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# అపుడు జగన్ ముంచింది.... ఇపుడు కూటమిని ..?



**అమరావతి, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్ :**

కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు అంటూ రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలను ప్రారంభించారు కూటమి నేతలు. దీంతో కూటమి ఎమ్మెల్యేలు గ్రామాలలో తిరిగి ప్రభుత్వం గురించి పాజిటివ్గా ప్రచారం చేయడానికి సిద్ధమయ్యారు. కానీ ఈ కార్యక్రమంలో వారు వ్యవహరిస్తున్న తీరు చెబుతున్న మాటలను సైతం గమనిస్తే గతంలో జగన్ గడపగడపకు వైసిపి కార్యక్రమం నిర్వహించినటువంటి తంతే ఇప్పుడు గుర్తుకు వస్తున్నట్లు కనిపిస్తోందట ప్రజలకు. అప్పట్లో తమ పార్టీ నాయకులు అందరినీ కూడా ఇంటింటికి తిప్పి వైసిపి ప్రభుత్వం గురించి జగన్ గురించి ఎక్కువగా చెప్పించారు.

ఇప్పుడు కూడా అటు కూటమి ప్రభుత్వం గురించి సీఎం చంద్రబాబు గురించి భజన చేస్తున్నారట. అప్పట్లో వైసీపీ పార్టీని ముంచింది ఇది అని.. ఈ వాస్తవాన్ని ఇప్పటి కూటమి ప్రభుత్వం గుర్తించకపోతే చాలా కష్టం అంటూ పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి సుపరిపాలనలో తొలి అడుగు అనే అంశం సీఎం చంద్రబాబుకి తాకిన ఒక అద్భుతమైన కాపీ పేస్ట్ కార్యక్రమం. గతంలో జగన్ చేపట్టిన గడపగడపకు వైసిపి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని అమలు చేశారు. అప్పట్లో ఆ కార్యక్రమం వారికి బాధ్యతతో కూడిన కార్యక్రమంగా భావించారు.

ఎన్నికలలో కనిపించిన నాయకులు గెలిచిన తర్వాత మళ్ళీ ఐదేళ్లపాటు ప్రజల వద్దకు ఎందుకు రావడం లేదు అనే వాటికి రీసన్ గానే ఇలా జగన్ ప్రతి ఇంటికి ప్రతి ఎమ్మెల్యేలు వెళ్లి తీరాలి అంటూ కార్యక్రమాలను చేపట్టారు. ఎలా ఎన్నోసార్లు సమీక్షలు కూడా నిర్వహించారు. ముఖ్యంగా ఎమ్మెల్యేలు సైతం తిరుగుతున్నారో లేదో అని ఎప్పటికప్పుడు నివేదికలను కూడా తెచ్చుకునే వారట జగన్ వ్యక్తిగతంగా కూడా కొన్ని సందర్భాలలో వారిని హెచ్చరించారట.

ఇప్పుడు మళ్లీ ఇదే కార్యక్రమాన్ని కాఫీ చేసి ఒకటో ఏడాది పూర్తికాగానే సుపరిపాలనలో మొదటి అడుగు అనే పేరుతో చంద్రబాబు అమలు చేశారు. అయితే ఇది చంద్రబాబును మాత్రమే పొగిడించుకోవాలని చేసినట్లుగా ఉందంట పలువురు నేతలు కామెంట్స్ చేస్తున్నారు. అప్పట్లో జగన్ గడపగడపకు వైసీపీ కార్యక్రమాల గురించి జగన్మోహన్ రెడ్డి గురించి ఎక్కువ భజన చేశారు. ఇప్పుడు కూటమి నేతలు కూడా అలాంటి పని చంద్రబాబు గురించి చేస్తున్నట్లు కనిపిస్తోందట. మరి ఇకనైనా ఇలాంటి విషయాలను జాగ్రత్తగా తీసుకుంటారేమో చూడాలి.

# 25 శాతం పాఠశాలలో ఉచిత ప్రవేశాలు కల్పించాలి...

**ఆదేశాలు పాటించని పాఠశాలలపై చర్యలు తప్పవు....జిల్లా కలెక్టర్**

**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ: విద్యాహక్కు చట్టం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రయివేట్ పాఠశాలల్లో పేద విద్యార్ధులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాలను ఈ నెల 9వ తేదీ నాటికి ఖచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని, ఆదేశాలను పాటించని పాఠశాలపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి హెచ్చరించారు.

గురువారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యాహక్కు చట్టం- 2009, సెక్షన్ 12(1)సి క్రింద ప్రయివేట్ పాఠశాలలో పేద, బలహీన వర్గాల కుటుంబాల పిల్లలకు 25 శాతం సీట్లు ఉచిత ప్రవేశాలు కల్పించే అంశంపై చర్చించి, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన మూడు వారాలుగా జిల్లాలో నిర్వహించిన గ్రివెన్స్ సెల్ కు విద్యాహక్కు చట్టం క్రింద ఉచిత ప్రవేశాలు కల్పించిన తమ పిల్లలకు ప్రయివేట్ పాఠశాలలు ఏదోఒక కారణం చెప్పి ఉచిత ప్రవేశాలు నిరాకరిస్తున్నాయని ఆందోళన చెందుతూ తల్లిదండ్రుల నుండి పెద్ద సంఖ్యలో పిర్యాదులు అందాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హత కలిగి, లాటరీలో కేటాయించిన ప్రతి పేద విద్యార్థికి ప్రయివేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టం, సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాల్సిందేనని ఆయన స్పష్టం చేసారు. ఈ నెల 10వ తేదీన జిల్లావ్యాప్తంగా పేరెంట్, టీచర్ సమావేశాలు జరుగుతాయని, పేద విద్యార్థులు తల్లికి వందనం పథకం ప్రయోజనాలు కోల్పోకుండా ప్రయివేట్ పాఠశాలలన్నీ ఈలోపున 9వ తేదీ నాటికి అర్హత కగిలిన వారందరికీ ఉచిత ప్రవేశాలు పూర్తి చేయాలని ఆదేశించారు. లాటరీలో కేటాయించిన ఏ విద్యార్థికి ఉచిత ప్రవేశం నిరాకరించినా, అందుకు స్పష్టమైన కారణాలతో సంబంధిత మండల విద్యాధికారికి ప్రయివేట్ యాజమాన్యలు వివరణ సమర్పించాలని తెలిపారు. పాఠశాలలు తెలిపిన అభ్యంతరాలు, కారణాలను పునర్ పరిశీలించి, తిరస్కరించిన విద్యార్థులలో అర్హులను ఎంఈఓలు మరల ఆయా పాఠశాలలకు కేటాయిస్తారని, అటువంటి విద్యార్థులకు పాఠశాలలు తప్పని సరిగా 25 శాతం ఉచిత ప్రవేశాల క్రింద చేర్చుకోవలసిందేనని, ఈ ఆదేశాలను పాటించని ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు గైకోంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. విద్యాహక్కు చట్టం క్రింద ఉచిత ప్రవేశాలపై ప్రయివేట్ విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో చేస్తున్న సంప్రతింపులు, ఈ అంశంపై దాఖలైన కోర్టు కేసులపై తీర్పుల మేరకు ప్రభుత్వం ఏ తదుపరి ఉత్తర్వులు జారీ చేసినా అవి అమలులోకి వస్తాయని, ఈ లోపు ప్రస్తుతం అమలులో ఉన్న లా ఆఫ్ ది లాండ్ ను, ఆదేశాలను ఖచ్చితంగా పాటించాల్సిందేని, లేని పక్షంలో చర్యలను ఎదుర్కొన వలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో ప్రయివేట్ విద్యాసంస్థల ప్రతినిధులు యం.విజయకుమార్, సురేష్ లు మాట్లాడుతూ ఉచిత ప్రవేశాలలో ఎదురౌతున్న ఇబ్బందులపై చర్చించేందుకు ఏ జిల్లాలోను లేని విధంగా కాకినాడ జిల్లాలో ప్రయివేట్ విద్యాసంస్థలతో సమావేశం ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. 2022-23 నుండి గడచిన మూడేళ్లుగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నామని, అయితే ఈ సంవత్సరం ఉచిత ప్రవేశాలపై నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ కానందున యాజమాన్యాలు సంశయానికి గురౌతున్నాయని తెలిపారు. విద్యార్థుల అర్హత నిర్ణయంలో ఎదురౌతున్న ఇబ్బందులను కలెక్టరుకు వివరించారు. ప్రయివేట్ యాజమాన్యాలు తెలిపిన ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి సమర్పిస్తామని, ఈలోగా ఉచిత ప్రవేశాలు కొసాగించి ఈ నెల 9వ తేదీనాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు మరోమారు కోరారు. యాజమాన్యాలు తిరస్కరణకు చూపిన కారణాలను పరిశీలించి వాటిపై నివేదిక తనకు సమర్పిచాలని ఆయన ఎంఈఓలను ఆదేశించారు.



ఈ సమావేశంలో డిఈఓ పి.రమేష్, సమగ్రశిక్షాభియాన్ ఎపిసి వేణుగోపాల్, యంఈఓలు, ప్రయివేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీలోకి చేరికలు

**జిల్లా ప్రెసిడెంట్ శాంత కుమారి**

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని, భాస్కర టాకీస్ లో జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహిళలలు ,యువకులు బీజేపీలో చేరుతున్నారని జిల్లా ఇంచార్జి గంగయ్య, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మటం శాంతకుమారి అన్నారు.గురువారం కూనవరం మండల కేంద్రంలోని విజయ భాస్కర్ టాకీస్ లో నియోజకవర్గ కో కన్వీనర్ కారం దారయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు జిల్లా అధ్యక్షులు మఠం శాంతకుమారి,జిల్లా ఇంచార్జి గంగయ్య పాల్గొని ప్రసంగించారు.నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా నాలుగవ స్థానంలో నిలబెట్టిన ఘనత మోదీ కి దక్కుతుందని అన్నారు.అన్ని రంగాల్లో దేశం ప్రధమ స్థానంలో నిలుస్తుందని అన్నారు.ఎటపాక మాండలం గొమ్ముకొత్తగూడెం , చలంపాలెం, కొత్తూరు నారాయనపురం అయ్యవారిపేట, రాఘవాపురం, నల్లకుంట ,కుసుమనపల్లి గ్రామలనుండి మోదుగు పెరమయ్య ,శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుంజం వీర వెంకట సత్యనారాయణమ్మ తో పాటు ఆమె సారధ్యంలో 420 మంది కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో జాయిన్ అయ్యారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల రామారావు,జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకే ఆధునిక యంత్రాలు

**డ్రోన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా 80 శాతం రాయితీతో రైతులకు వ్యవసాయ డ్రోన్లను అందిస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర సీ హెచ్ సీ రైతు గ్రూపుకు వ్యవసాయ డ్రోన్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, వ్యవసాయ పెట్టుబడులను తగ్గించేందుకు, పురుగుమందులు మరియు సూక్ష్మ ఎరువులను సమయానికి పంటలకు పిచికారీ చేయేందుకు డ్రోన్ల వినియోగం అవసరం అని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం భారీగా సబ్సిడీ అందిస్తోంది. ప్రతి డ్రోన్ యూనిట్‌కు రూ. 9.80 లక్షల ఖర్చు కాగా, రైతు వాటా కేవలం రూ. 1.96 లక్షలు మాత్రమేనని, మిగిలిన రూ. 8 లక్షలను ప్రభుత్వం భరిస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 875 డ్రోన్ యూనిట్లను మంజూరు చేసినట్టు చెప్పారు. ఐదుగురు సభ్యులతో కూడిన రైతు గ్రూపులను లబ్ధిదారులుగా గుర్తించి,



వారికి వ్యవసాయ శాఖ శిక్షణను కూడా అందించిందన్నారు. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణంగా అందించి, డ్రోన్ కంపెనీలకు చెల్లించే విధంగా చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కుంచే రాజా, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, ఏడీఏ జి. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్, తవటం వీరభద్రరావు, ఐటీబీ బ్యాంక్ మేనేజర్, సాయికిరణ్, రైతు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో హిమాలయ ఆప్టికల్ 10వ బ్రాంచ్ ఘనంగా ప్రారంభం

## - 85 ఏళ్ల అనుభవంతో అత్యధిక సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమండ్రి స్థానిక ఏ.వి అప్పారావు రోడ్డు నందు హిమాలయ ఆప్టికల్ స్టోర్ అత్యంత వైభవంగా ప్రారంభించారు. కళ్ళజోళ్ళ రంగంలో 85 ఏళ్ల అనుభవం కలిగిన హిమాలయ ఆప్టికల్ విలాసవంతమైన అత్యాధునిక కళ్ళద్దాలను అందించుటలో ఒక గొప్ప మైలురాయిని చేరుకున్నాది. రాజమండ్రిలో ప్రారంభించిన ఈ స్టోర్ ఆంధ్రప్రదేశ్ లో హిమాలయ ఆప్టికల్ వారి 10వ స్టోర్. ఈ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొని గొప్ప విశిష్టత కలిగిన హిమాలయ ఆప్టికల్స్ రాజమండ్రిలో ప్రారంభించటం చాల సంతోషంగా ఉంది అన్నారు. ఈ సరికొత్త హిమాలయ ఆప్టికల్ స్టోర్ అన్ని ఆధునిక సాంకేతిక హంగులను కలిగి మిమ్మల్ని ఆకర్షించు రీతిలో వివిధ శ్రేణుల కళ్ళజోళ్ళు మీకు ప్రదర్శిస్తుంది. నాణ్యత కలిగి సమకాలికతను ప్రతిబింబించు సొగసైన డిజైన్స్ అద్భుతమైన స్టోర్ అంతర్భాగం మిమ్మల్ని ఆకట్టుకుంటాయి.

హిమాలయ ఆప్టికల్ తన ఖాతాదారుల అవసరాలను తీర్చడంలో నిమగ్నమై, వారి నేత్ర సంరక్షణకు నిబద్ధతతో పనిచేస్తున్నాది. స్టోర్ నందలి అత్యంత అనుభవశాలురైన శిక్షణ పొందిన ఆప్టోమెట్రిస్టులు బృందం నిర్వహించు 360 డిగ్రీల కంటి పరీక్షలు ఖచ్చితత్వాన్ని నిర్ధారిస్తాయి. కంటి చూపును మరియు కంటి లోపలి అమరికలు కొలుచుటకు అవసరమైన సాంకేతిక సాధనాల వ్యవస్థ "విసియోఫీస్" స్టోర్ నందు అందుబాటులో కలదు. దీనిద్వారా కంటికి సంబంధించిన దృష్టి లోపాలు గుర్తించి సవరించ వచ్చును మరియు అందుకు అనువైన సౌకర్యవంతమైన కళ్ళ జోడు, కాంటాక్ట్ లెన్స్ అందించుటకు వీలవుతుంది. నూతనంగా ఆవిష్కరించిన హిమాలయ ఆప్టికల్ నేత్ర సంరక్షణకు అవసరమైన అత్యుత్తమ పరిష్కారాలను అందిస్తుంది.

హిమాలయ ఆప్టికల్ అత్యుత్తమ నాణ్యత కళ్లజోళ్లను అందించటమే కాక సాంకేతికతతో కూడిన అత్యాధునిక సేవలను అందిస్తుంది. హిమాలయ ఆప్టికల్ నూతన స్టోర్ ఖచ్చితమైన ఫలితాలను అందించుటకు ఆటోమేటెడ్ లెన్స్ ఫిట్టింగ్ మరియు కటింగ్ వ్యవస్థను కలిగి ఉన్నది. విస్తృత శ్రేణి బ్రాండెడ్ సన్ గ్లాసెస్ ను 6 నెలల వారంటీతో ఎస్సిలర్ మరియు జైస్ వంటి ప్రీమియం లెన్స్ల నుండి ఎంపిక చేసుకోవచ్చును. హిమాలయ ఆప్టికల్ పిల్లల కోసం మయోఫియా నిర్వహణ ప్రత్యేకత కలిగి స్టైలెస్ట్ లెన్స్ అందిస్తుంది మరియు రంగుల ఎంపిక ఉచిత ట్రయల్స్తో వారు కోరిన విధంగా కాంటాక్ట్ లెన్స్ను తయారుచేసి అందిస్తుంది.

అనుభవజ్ఞులైన ఆప్టోమెట్రిస్టు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. హిమాలయ ఆప్టికల్ స్టోర్ నందు రే-బాన్, వోగ్, టామీ హిల్ఫిగర్, మోంట్ బ్లాంక్, బుల్బెర్రీ, ఎంపోరియో అర్మానీ, ఫిలా మరియు పోలీస్ వంటి ప్రతిష్టాత్మక ప్రపంచ శ్రేణి బ్రాండ్ల నుండి హై-ఎండ్ ఫ్రేముల మరియు సన్ గ్లాసెస్ మీకోసం ఈ స్టోర్ నందు అందుబాటులో ఉంటాయి. ప్రారంభోత్సవం సందర్భంగా హిమాలయా ఆప్టికల్ రీజినల్ హెడ్ మయాంక్ బంగూర్ మాట్లాడుతూ "మా సరికొత్త స్టోర్ అనుభూతిని పొందుటకు ఖాతాదారులను ఆహ్వానించడానికి మేము సంతోషిస్తున్నాము అన్నారు, స్టోర్ నందు లగ్జరీ ఆవిష్కరణలు విస్తృతంగా అందుబాటులో ఉంచాము అన్నారు. ఈ స్టోర్ అత్యుత్తమ కళ్లజోళ్ళు మరియు అసాధారణమైన ఖాతాదారుల సేవలు అందించటలో మా నిబద్ధతను సూచిస్తుంది అని అన్నారు.

# ఈతకోట గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఈతకోట గ్రామం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఏపీ 37 సి డబ్ల్యూ 1946 నంబర్ గల కారు టైర్ పేలడంతో అదుపుతప్పి డివైడర్ను ఢీకొని ఎదురుగా వస్తున్న ఏపీ 39 ఎస్ఎల్ 6369 కారున్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బొండాల వెంకటలక్ష్మి గుప్తా అనే వ్యక్తి మృతి చెందారు. ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దివ్యాంగుడికి ఆర్థిక సాయం అందించిన వంటేద్దు వెంకయ్యనాయుడు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

డి.రావులపాలెం సవరం పేట గ్రామంలో ఈతకోటి రాజారావు దివ్యంగుడైనటువంటి రాజారావుకి కోనసీమ దివ్యాంగుల సంక్షేమ సంఘం 11 వేల రూపాయలు వంటెద్దు వెంకన్న నాయుడు చేతుల మీదగా ఇవ్వటం జరిగింది . ఈ కార్యక్రమంలో కోనసీమ అధ్యక్షులు నాగవరపు పరశురాముడు సాధనాలు విజ్ఞేశ్వర రావు, బొంతు శ్రీనివాస్ పెనుమాల నాగరాజు గొల్లపల్లి బాబి , తిక్క బాబి ,మాజీ ఎంపీటీసీ నల్ల నాగరాజు పాల్గొన్నారు.



# తొండవరం గ్రామంలో సుపరిపాలన ప్రచార కార్యక్రమంలో ఎంపీ హరీష్ బాలయోగి



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా పి గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం తొండవరం గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు ప్రచార కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ కో కన్వీనర్ మోకా ఆనందసాగర్ లతో కలసి ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో గాని, అభివృద్ధిలో కానీ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మరియు ప్రజలు ఏమైనా సలహాలు ఇస్తే తెలుసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుసుకోవడం కోవడమే కార్యక్రమ ఉద్దేశం అన్నారు. జగన్ అమ్మఒడి ఇంట్లో ఒకరికి మాత్రమే ఇచ్చారని కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు తల్లికి వందనం చెల్లించామన్నారు. హామీల అమలులో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం వేసే డబ్బులతో పాటు రైతులకు అన్నదాత సుఖీభవ అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. సంక్షేమాన్ని అభివృద్ధిని ప్రజలకు సమపాలల్లో ప్రజలకు అందిస్తామని ఎంపీ హరీష్ తెలిపారు.



# కిక్ బాక్సర్లను అభినందిస్తున్న సి ఆర్ సి కార్యవర్గం

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం**

విశాఖపట్నం ఆర్ కె బీచ్ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తూరు సెంటర్ మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు మెడలు సాధించినట్లు సీనియర్ గ్రాండ్ మాస్టర్ టీ అబ్బులు తెలిపారు. సీనియర్స్ బాయ్స్ 66 కేజీలకు భాగంలో జి వీరబాబు, సిల్వర్ మెడల్ సాధించగా గర్ల్స్ సీనియర్స్ 45 కేజీల విభాగంలో తాతపూడి ఐశ్వర్య, సిల్వర్ మెడల్ 42 కేజీల విభాగంలో గొల్లపల్లి చంద్రిక బ్రాంజ్ మెడల్ సాధించారు. సాధించిన విద్యార్థులను గురువారం స్థానిక అక్షర థియేటర్ ఆవరణలో సి ఆర్ సి అధ్యక్షులు తాడి నాగ మోహన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వారు పలుచోట్ల ఉచిత శిక్షణ ఇస్తూ విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో విజేతలగా తయారు చేసినందుకు వారిని అభినందించారు ఇలాంటి క్రీడాకారులకు రావులపాలెం కాస్మోపాలిటీ రిక్రియేషన్ క్లబ్ (సి ఆర్ సి) కార్యవర్గం ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ సి ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి వీర రాఘవరెడ్డి, మాజీ సి ఆర్ సి ప్రధాన కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డి, మదర్ తెరిసా స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ టి అబ్బులు, డైరెక్టర్ టి వెంకటలక్ష్మి, సీనియర్ కోచ్ మెరుపే సత్య కాంత్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# ఎడిటర్ వాయిస్

## తుది దశకు చేరిన చర్చలు

### -వ్యవసాయం, డెయిరీ రంగాల్లో అమెరికా ప్రవేశంపై భారత్ అభ్యంతరాలు

**విశ్వం వాయిస్ న్యూస్ వాషింగ్టన్ :**

భారత్, అమెరికా మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయి. 48 గంటల్లో 'మధ్యంతర' ఒప్పందం కుదరవచ్చునని సంబంధిత అధికారులు తెలిపారు. వ్యవసాయం, డెయిరీ రంగాలలోకి అమెరికా ఉత్పత్తులను పూర్తి స్థాయిలో అనుమతించే విషయంపై భారత్‌లో ప్రజల నుండి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది.




ప్రతీకార సుంకాల విధింపునకు ఇచ్చిన 90 రోజుల విరామ సమయం ఈ నెల 9వ తదీతో ముగుస్తుండడంతో ఈ లోగానే ఏదోలా ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్ భావిస్తోంది. ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం వాషింగ్టన్‌లో మకాం వేసి సంప్రదింపులు కొనసాగిస్తోంది.

భారత వ్యవసాయ రంగంలోకి అమెరికా ఉత్పత్తులను విస్తృత స్థాయిలో అనుమతించాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. ప్రధానంగా అమెరికాలో జన్యుపరంగా అభివృద్ధి చేసి పండిస్తున్న మొక్కజొన్న, సోయాబీన్, బియ్యం, గోధుమలపై సుంకాలు తగ్గించాలని ట్రంప్ సర్కార్ ఒత్తిడి చేస్తోంది. అమెరికాలో వ్యవసాయ రంగానికి భారీ సబ్సిడీలు అందుతున్నాయి. మన దేశంలో ఒక్కో రైతు ఏడాదికి 282 డాలర్ల సబ్సిడీ మాత్రమే పొందుతుండగా అమెరికాలో 61,000 డాలర్లు పొందుతున్నాడు.

తమ వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తులను భారత్ అనుమతిస్తే ఇరువురికీ ప్రయోజనం చేకూరుతుందని అమెరికా చెబుతోంది. అయితే ఎక్కువ లబ్ది పొందేది అమెరికాయే. దేశంలోని కార్మికులలో దాదాపు సగం మంది వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నందున ట్రంప్ ప్రభుత్వ డిమాండ్‌కు అంగీకరిస్తే వారి జీవనోపాధి దెబ్బతినే ప్రమాదం ఉంది. అధిక సబ్సిడీతో కూడిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు భారత మార్కెట్‌లోకి కుప్పలు తెప్పలుగా వచ్చి పడితే ఆహార భద్రతా ప్రమాణాలు దెబ్బతింటాయి. అదీకాక జన్యుపరంగా అభివృద్ధి చేసిన పంటలు కాలుష్యానికి కారణమవుతాయి. అవి మన స్థానిక విత్తన రకాలకు హాని కలిగిస్తాయి. వ్యవసాయ ఉత్పత్తి, ఆ రంగం కల్పిస్తున్న ఉపాధి, డిమాండ్-సరఫరాల విషయంలో కూడా చాలా వ్యత్యాసం ఉంది.

# చిన్న, సన్నకారు, కౌలు రైతులు హక్కుల కోసం పోరాడాలి

## - సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు





**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-**

అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కె.గంగవరం మండలంలో చిన్న, సన్నకారు, కౌలు రైతుల సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సులో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో చిన్న, సన్న, కౌలు రైతులు పాల్గొన్నారు. సదస్సు ద్వారా కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చ జరిపారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వి.చిట్టిబాబు, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం, పీ. డీ ఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ మాట్లాడుతూ చిన్న, సన్నకారు, కౌలు రైతులు తీవ్రంగా సంక్షోభంలో ఉన్నారన్నారు.కౌలు ఒప్పందాలకు చట్టబద్ధ గుర్తింపు లేకపోవడం, పంటల నష్టానికి పరిహారం లేకపోవడం, గిట్టుబాటు ధర లేకపోవడం, బ్యాంకు రుణాలు అందకపోవడం వంటి సమస్యల కారణంగా రైతులపై తీవ్ర ఒత్తిడి నెలకొందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో చాలా మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న దుస్థితి కొనసాగుతోందని, ఇది వ్యవసాయ రంగానికి మచ్చగా నిలుస్తోందన్నారు.

గత కొన్ని సంవత్సరాల్లో వందలాది మంది కౌలు రైతులు అప్పుల భారంతో, పంట నష్టాలతో, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యలు కేవలం వ్యక్తిగత విషాదం కాదు, అది వ్యవస్థ పరమైన వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.కూటమి ప్రభుత్వం కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇస్తామని, ఎకరానికి 20వేలు అన్నదాత సుఖీభవ, మరో 20వేలు బ్యాంకు రుణం ఇప్పిస్తామని ప్రచారం చేసింది. కానీ తర్వాత చతికిల పడింది. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేమని రాష్ట్రం అప్పుల్లో ఉందని ముఖ్యంత్రి తేల్చేశారు. ఇటీవల విశాఖ లో టీ.సి. ఎస్.ఉర్సా కంపెనికి ఎకరానికి సంవత్సరానికి 90 పైసలు లీజుకి 99 సంవత్సరాలకు 3 వేల కోట్ల విలువ చేసే 60 ఎకరాలు భూమిని కట్ట బెట్టడం దేనికి సంకేతం అన్నారు.70 శాతం రాష్ట్రంలో కౌలు రైతులు వ్యవసాయం సాగు చేస్తున్నారని. వీరంతా ఎస్. సి, ఎస్ టీ, బీ.సీ మైనారిటీ ఇతర పేద వర్గాలు సాగు చేస్తున్నారని అన్నారు.

ఈ సదస్సులో కౌలు రైతుల కోసం తీసుకోవాల్సిన చర్యలపై తీర్మానాలు గట్టిగా ప్రవేశ పెట్టబడ్డాయి. వీటిలో ముఖ్యంగా కౌలు ఒప్పందాల రిజిస్ట్రేషన్, సాగు భూములపై హక్కులు, నష్టపరిహారం, రుణాలు, కనీస మద్దతు ధర చట్టబద్ధత, మరియు భూసంస్కరణల అమలు వంటి అంశాలు ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో గంగవరం రైతు కూలీ సంఘం నాయకులు జనిపల్లి ప్రసాద్, చెల్లే లక్ష్మి, ఇళ్ళ సత్య నారాయణ, ఖండవల్లి శ్రీనివాస్, పీ.నరసింహామూర్తి పి.సుబ్బారావు, ఉండ్రు కార్తీక్,అనుసూరి సత్య నారాయణ, ఖండవల్లి దావీద్, ఖండవల్లి సంసేన్, కె.సత్య నారాయణ, రమాదేవి, సుందర పల్లి అప్పారావు, జి.నాగేశ్వర రావు తదితరుల పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శుక్రవారం 04 జూలై 2025
www.viswamvoice.com



# కుల వృత్తులను ఆదుకుని గ్రామీణ సంస్కృతిని కాపాడాలి

**- కుల వృత్తులు కేవలం ఆర్థిక వనరులు మాత్రమే కాదు, మన సంస్కృతికి మూలం - ఎం.బి.సి సంఘ అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు**

**- ప్రోత్సాహం లేక ఇతర ప్రాంతాలకు వలస పోతున్న పరిస్థితులను అధిగమించేలా ప్రభుత్వాలు సహకరించాలి**

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-**

కులవృత్తికి దక్కాల్సిన గౌరవం సమాజంలో కరువవుతోందని, బ్రాండెడ్ వస్తువులు బిజినెస్ విస్తరణతో సంప్రదాయ సేవా కులవృత్తులు, చేతిపనులు కనుమరుగవుతున్నాయని, రామచంద్రపురం నియోజకవర్గ ఎం.బి.సి సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తుల పట్ల చిన్నచూపుతో, సంస్కృతి పై గౌరవం, కళాకారుల నైపుణ్యం మసకబారిపోయి, మరుగున పడిపోతాయన్నారు. ఒక సమాజం శాశ్వతంగా నిలబడాలంటే మూలాదారాలు ముఖ్యమని, విలువలు, కులవృత్తులు భారత దేశ గ్రామీణ నిర్మాణంలో కలిసిపోయిన జీవన తంత్రమన్నారు, ప్రతీ కులానికి ఒక వృత్తి, ప్రతీ కులానికి ఒక గౌరవం అనే తత్వం శతాబ్దాలుగా గ్రామ జీవన శైలికి ఊపిరిలా ఉందని, కాని తాజాగా కార్పొరేట్ విస్తరణ. బ్రాండెడ్ మార్కెటింగ్, గ్లోబల్ ఫ్యాషన్ కల్చర్ ఈ మూడు కలిసి, సంప్రదాయ వృత్తుల మెడపై కత్తిగా మారిపోయాయని, ఇది కేవలం ఆర్థికంగా కాదు సామాజిక నిర్మాణం వారసత్వ కళలు. కుటుంబ జీవనవిధానాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయన్నారు. కుల వృత్తులలో ముఖ్యంగా రజక, నాయిబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, కుమ్మరి, మత్స్యకార, దేవాంగ, మేధర, గంగిరెద్దుల, ఉప్పర, కమ్మర, యాదవ, తెలికుల, దాసర తదితర కులాలకు జీవన విధానం ప్రకారం ఆర్థికంగా వెనకబడి ఉన్నారని, ప్రభుత్వం కుల వృత్తి కార్పొరేషన్ లు ఏర్పాటు చేసినా వాటిలో పూర్తి నిధులు లేకపోవడం బాధాకరమని విచారం వ్యక్తంచేశారు, గ్రామీణ ప్రాంతాల్లో జీవన విధానం సరిగ్గా లేక ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు వలస వెళ్తూ, దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తగు చర్యలు తీసుకోకపోతే, గ్రామీణ ప్రాంతాల్లో సైతం మన కళలు,మన వృత్తులు అంతరించి పోయే పరిస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రభుత్వం ఆయా కులవృత్తి దారులకు నాబార్డు, ఎం.ఎస్.ఎం.ఇ, కే.వి.ఐ.సి వంటి సంస్థలు ద్వారా ప్రభుత్వ సహకారంతో బ్యాంకు ఋణాలు మంజూరు చేసి వారి జీవన విధానాన్ని మెరుగుపరాచాలని పత్రికా ముఖంగా కోరుతున్నానని తెలిపారు.



## రోడ్ ప్రమాదంలో గాయపడ్డ మహిళ...



**- హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తన వాహనంలో తరలించిన రూరల్ సీఐ దొరరాజు...**

**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...**

మండపేట మండలం ఇప్పనపాడు రోడ్‌లో జరిగిన ప్రమాదంలో ఓ వృద్ధురాలు గాయపడగా ఆటోలు, అంబులెన్స్ రాకపోవడంతో అక్కడే వేచి ఉన్నారు. ఈ క్రమంలో ఇప్పనపాడు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి మండపేట విచ్చేస్తున్న మండపేట రూరల్ సిఐ పి దొర రాజు అక్కడ జనాన్ని చూసి తన వాహనాన్ని అక్కడ నిలిపి వాకబు చేశారు. అక్కడ గాయపడి ఉన్న మహిళను హుటా హుటిన తన వాహనం లో ఎక్కించుకుని మండపేట ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్చారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండపేట రావులపేట కు చెందిన గరగ సత్యవతి(60) వైజాగ్ నుండి రైలు లో ద్వారపూడి వచ్చారు. ఆమె మనువడు తరుణ్ ఆమెను మోటర్ సైకిల్ పై మండపేట తీసుకొని వస్తుండగా దారి మద్యలో ఇప్పనపాడు నవీన రైస్ మిల్లు ఎదురుగా వచ్చేసరికి మోటర్ సైకిల్ అదుపు తప్పి సత్యవతి రోడ్ పై పడింది. తలకు గాయం అయింది. స్థానికులు అక్కడికి చేరుకొని అంబులెన్స్ కు కాల్ చేశారు. ఇలోగా ఏదైనా ఆటో వస్తె అందులో తరలించేందుకు ఎదురు చూస్తున్నారు. ఎంత సేపటి వాహనాలు రాకపోవడంతో ఆందోళన చెందారు. అదే సమయంలో రూరల్ స్టేషన్‌లో పని ముగించుకొని మండపేట తన కార్యాలయంకు వెళుతున్న రూరల్ సి ఐ దొర రాజు తన వాహనాన్ని నిలిపి ఆమెను ఎక్కించుకొని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో చేరుకోవడంతో ప్రాణాపాయం తప్పిందని వైద్యులు చెప్పారు. ఆమె చికిత్స పొందుతూ కోలుకున్నారు. కాగా మానవతా దృక్పథం తో సి ఐ దొర రాజు స్వయంగా ఆమెను తన జిప్‌లో ఎక్కించుకొని తీసుకు వెళ్లడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉప్పంగల జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించిన డీసీ చైర్మన్ భాస్కర్ రాజు

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:**

కాకినాడ జిల్లాతాళ్ళరేవు మండలం ఉప్పంగల గ్రామపంచాయతీలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గురువారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వెగేశ్నభాస్కర్ రాజు పరిశీలించారు. ఉప్పంగల ఉపాధి హామీ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పైడికొండల లోవరాజు ఉపాధి హామీ వేతనదారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై ప్రవేటు స్కూల్ బస్సులు పార్కింగ్

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-**

రామచంద్రపురం పట్టణంలో స్థానిక సూర్యనగర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వెళ్లే మార్గం ప్రయాణికులుతో నిత్యం రద్దిగా ఉంటుంది. అయితే అదే రోడ్డు లో స్థానికంగా మోడరన్ కాలేజీ ఉంది అనే విషయం అందరికి తెలిసిందే. అదే కాలేజీకి చెందిన అనేక బస్సులును రోడ్డుపైనే పార్కింగ్ చెయ్యడం వలన రోడ్డు సగభాగం వరుకు ముసివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వెళ్ళవలసిన పరిస్థితి.దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ప్రజల బాగోగులను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**- వినాశనం నుంచి... వికాసం వైపు రాష్ట్రం**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

గత ఐదేళ్లలో వైకాపా మిగిల్చిన విధ్వంసకర పరిస్థితుల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం వికాసం వైపు అడుగులు వేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమం రాజమహేంద్రవరం రెండవ రోజుకు చేరుకుంది. గురువారం స్థానిక 11వ డివిజన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్...మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యార్రా వేణు గోపాలరాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాస్, నాయకులు మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకిరామయ్య తదితరులతో కలిసి డివిజన్ ఇంచార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్ లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఏడాది పొడవునా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అవస రాలున్నాయని ఆరా తీశారు. అవి కూడా చేస్తామంటూ భరోసా ఇచ్చారు. తల్లికివందనం మీకు అందిందా. ఎంత మంది పిల్లలున్నా ఇచ్చిన మాటకు నిలబడి మీ ఖాతాల్లో వేశాం. మీరు పిల్లలు సంతోషంగా ఉన్నారా..? అని ఆరా తీశారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. లేవలేని వికలాంగులు, వృద్ధుల వద్దకు వెళ్లి వారితో కూర్చుని వారి సమస్యలను కూలంకుషంగా అడిగి తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం పూర్తిగా నాశనమైందని, కూటమి ప్రభుత్వం రాకతో ఇప్పుడిప్పుడే ఆర్థికంగా ఎదుగుతూ రాష్ట్రాన్నిగాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. రాబోయే నాలుగుఏళ్లలో కూటమి ప్రభుత్వం చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెల్లేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈఏడాది సుపరిపాలన అంతా జనరంజకమేనని, అభివృద్ధి, సంక్షేమమే సుపరిపాలన తొలిఅడుగు నినాదంతో ఇంటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వైకాపా వాళ్లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. పేదలను ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాలం నుంచి ప్రజలకు అవసరమైన రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామని, నగరంలో వర్షం ముంపు ప్రాంతాల్లో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టీటీడీకి చెందిన నాయకులు, క్లష్టర్లు, యూనిట్లు, బూత్ స్థాయి సభ్యులు అంతా ఇంటింటికీ వెళ్లి రూ. వెయ్యి పెంచిన పెన్షన్ వల్ల సంతృప్తిగా ఉందా లేదా, దీపం పథకంలో గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వల్ల సంతోషంగా ఉన్నారా లేదా అనేది తెలుసుకుని వారికి ఇంకా ఏమి కావాలో అది కూడా అడిగి ఈ వివరాలను మై టీడీపీ యాప్ ద్వారా అధిష్టానానికి పంపిస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందన్నారు. సీఎం చంద్రబాబు తొలి ఏడాదిలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్‌ల పెంపు, యువతకు ఉద్యోగాల నియామకాలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు అచ్యుతరామారావు, రేగేటి సూరిబాబు, తోట కిరణ్, ప్రభాకర్, అడబాల రాజా, గరికిన రామారావు, సత్యవేణి, భవానీ, పిల్లి రవి, జాజుల గోవిందరాజు, రెడ్డి వెంకన్నదోర, ఈనాడు వెంకటేశ్వరరావు, సత్య, విజయ, చింత లక్ష్మి, భద్రి, ఆళ్ల దేవి, రేలంగి శ్యామ్, నరేష్, నడిమింటి సత్తిబాబు, యామాల లక్ష్మి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని వినతి....

**కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్**

ప్రయివేటు విద్యాసంస్థలలో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డిపల్లి రాజేష్, మోహన్ కోరారు.

ఈమేరకు యునైటెడ్ ప్రయివేటు ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్ఎస్ఎన్. విద్యాసంస్థలు అధినేత ముతుకుమిల్లి శ్రీవిజయ్‌కు వినతిపత్రం అందజేశారు. చాలామంది పాత్రికేయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి పిల్లలకు ప్రెస్క్లబ్ తరపున ఫీజు రాయితీ కోరుతున్నామని అన్నారు. శ్రీవిజయ్ సానుకూలంగా స్పందించి పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీవిజయ్‌ను కాకినాడ సిటీ ప్రెస్క్లబ్ తరపున చిరు సత్కారం చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టంలో లోపాలు...

**- వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి...**

**- మండపేట ముస్లిం జె ఏ సి డిమాండ్...**



**మండపేట టౌన్.. విశ్వం వాయిస్ న్యూస్...**

కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని ముస్లిం జె ఏ సి కన్వీనర్ సయ్యద్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కలెక్టర్‌లకు వినతిపత్రం ఇస్తున్నారని తెలిపారు. దీంతో డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యలయంలో డిఅర్‌ఓకు మండపేట ముస్లిం జెఏసి సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారనీ స్థానిక మీడియా కు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంలో అనేక లోపాభూయిష్టమైన అంశాలున్నాయని ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జె ఏ సి కో-కన్వీనర్స్ షేక్ మౌలానా , ఎండీ అర్షి, సభ్యులు ఎండి అతవూర్ రెహమాన్ అల్తాఫ్, జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షుడు షేక్ ఇబ్రాహీం, షేక్ మౌలాలి, అల్ అమీన్ మజీద్ ప్రెసిడెంట్ ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...**

ఏడిద కొత్తూరు రోడ్డులో పెద్దమ్మ తల్లి గుడి వద్ద ఉన్న సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ నిలుపుదల చేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రత్నాలరావు తెలియజేశారు. మండపేట బైపాస్ రోడ్డు, ఏడిద రోడ్డు, రాజీవ్ గృహకల్ప, సంఘం కాలనీ, విజయలక్ష్మి నగర్, మెహర్ బాబా ఆశ్రమం, తదితర చుట్టుపక్కల ప్రాంతాలలో పరిస్థితులను బట్టి దఫా దఫాలుగా విద్యుత్ నిలుపుదల చేయడం జరుగుతుందని పట్టణ ప్రజలు దీనికి సహకరించాలని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.



## ప్రపంచ టూ వీలర్స్ మెకానిక్ డే

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



అమలాపురం పట్టణంలోని టూ వీలర్స్ మెకానిక్ యూనియన్ శ్రీ వరసిద్ధి వినాయక మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ టూ వీలర్స్ మెకానిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయం వద్దకు అధిక సంఖ్యలో టూ వీలర్స్ మెకానిక్‌లు చేరుకుని కేక్‌ను కట్ చేశారు. అనంతరం స్థానిక మానసిక వికలాంగుల ఆశ్రమానికి మరియు వృద్ధుల ఆశ్రమానికి భోజనాలు అందజేశామని యూనియన్ ప్రెసిడెంట్ జి రెడ్డినాయుడు తెలిపారు. అలాగే మోకానిక్స్ సోదరులందరికీ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కూర్మా నరసింహరావు, సెక్రెటరీ కుప్పాల శ్రావణ్ కుమార్, ట్రెజరర్ గోకరకొండ బాల, మెంబర్లు నల్లా శ్రీనివాస్, దంగేటి శ్రీనివాస్, కాంద్రేగుల గోపాలకృష్ణ, గుమ్మళ్ళ శ్రీను, పెదపూడి శ్రీను, పేరా బత్తుల రమేష్, కుడుపూడి రామకృష్ణ, కోలా నాగేశ్వరరావు, అంజూరు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం సమాజానికి హానికరం...

**- డా. అడ్డాల**

**కాకినాడరూరల్:విశ్వం వాయిస్ న్యూస్**

స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఏ సభ్యుల చే చేనేత వస్త్ర సంచులను విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" ప్లాస్టిక్ సంచుల వాడకం సమాజానికి హానికరమని, వాటి వాడకం వలన పర్యావరణంలో హానికరమైన మార్పుల తో పాటు అటు ప్రజానికానికి, ఇటు పశు సంరక్షణకు మరింత ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్‌కు బదులుగా వస్త్ర సంచులు ఎంచుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ మంచికి తోడ్పడుతున్నట్లని, మీ ఇంటికి వస్తువులను కొనడానికి బజారుకి వెళ్లినప్పుడు మీ స్వంత సంచులను తీసుకు వెళ్ళండి అని అన్నారు, ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో వస్త్ర సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్లాస్టిక్ వాడకం వలన కలిగే హానికరమైన నష్టాలను గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేధించేలా సమాజాన్ని చైతన్య పరచ్చాలన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సి డి సెచ్ కన్వీనర్ డా శ్రీవల్లి డా లిఖిత డా మాధురి భవానీ విద్యార్థులు పాల్గొన్నారు.




మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

## జిజిహెచ్‌లో పారదర్శకంగా రీజనల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డు నిర్వహణ...

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్**



కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్)లో రీజనల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డు నిర్వహణను సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి పర్యవేక్షణలో పూర్తిగా పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ మరియు సైకియాట్రీ విభాగాలకు చెందిన నిపుణుల బృందం చురుకుగా పాల్గొంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఇతర అవసరమున్న వ్యక్తుల ఆరోగ్య స్థితి పై నిపుణుల ఆధారిత మెడికల్ అంచనా నివేదిక అందించడం, పలు రకాల సేవా నియామకాలు, పదవీ విరమణ, ఉద్యోగ హాజరు మినహాయింపులు, ఫిట్‌నెస్ ధ్రువీకరణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ప్రజల ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా రీజనల్ మెడికల్ బోర్డు నిర్వాహనం జరగాలనే ఆశయం తో. ప్రతి దశలో పారదర్శకత, వైద్య నిపుణుల కృషి, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం వైద్య రంగంలో అందిస్తున్న నాణ్యమైన సేవల సూచికగా నిలుస్తాయని ఆరోగ్యవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. రాబోయే రోజుల్లో మరింత ఆధునీకీకరణతో బోర్డు సమావేశాల నిర్వహణను మరింత సమర్థవంతంగా తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటామని డాక్టర్ల బృందం తెలిపారు.

## ప్రజల ఆరోగ్య భద్రతకు నమ్మకమైన కేంద్రంగా జిజి హెచ్...

**- కాకినాడ జిజిహెచ్‌లో రివ్యూ ఓపి సేవలు ప్రజలకు వరం....**

**- సూపర్డెంట్ డాక్టర్ లావణ్య కుమారి...**

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్**



ప్రజల వైద్య ఆరోగ్యాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని, కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్)లో జరుగుతున్న రెండవ పూట రివ్యూ ఓపి విధానం రోగులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఆమె ఔట్ పేషెంట్ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య కుమారి మీడియాతో మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలను ప్రతిబింబిస్తూ, రోగులకు ఒకేరోజులో రోగనిర్ధారణ, పరీక్షలు, మందుల పంపిణీ వంటి అన్ని వైద్య సేవలు అందించాలన్నదే మా లక్ష్యం. అందులో భాగంగానే మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెండవ పూట ఓపి నిర్వహిస్తున్నామని వివరించారు. అందుబాటులో ఉన్న రివ్యూ ఓపి ద్వారా ఉదయం వైద్యులను కలిసిన రోగులు డాక్టర్ సూచించిన పరీక్షల రిపోర్టులను మధ్యాహ్నం చూపించి అదేరోజు చికిత్స పొందే అవకాశం ఉందని. ఇది ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంతో ఉపయుక్తంగా మారుతుందని ఆమె అన్నారు. ఇప్పటి వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకే ఓపి సేవలు ఉండగా, నేడు రోగుల సంఖ్య పెరగడంతో పాటు, వైద్య అవసరాల దృష్ట్యా సాయంత్రం 4 గంటల వరకు సేవలు విస్తరించబడ్డాయని తెలిపారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఆసుపత్రి సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తున్నారు. డాక్టర్ లావణ్య కుమారి పర్యవేక్షణ లో ఆసుపత్రి అభివృద్ధి దిశగా వేగంగా పురోగమిస్తోంది. రోగుల అభిప్రాయాలను గౌరవించి, వారి అవసరాలను గుర్తించి వేగంగా స్పందించడంలో ఆసుపత్రి ముందడుగు వేస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆశించిన ప్రజారోగ్య పరిరక్షణకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని పలువురు రోగులు అభిప్రాయపడ్డారు.

## జగ్గంపేట నాగేశ్వర థియేటర్‌లో హరిహర వీరమల్లు ట్రైలర్ విడుదల

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్**





జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన చారిత్రక చిత్రం హరిహర వీరమల్లు ట్రైలర్‌ను బుధవారం జగ్గంపేట నాగేశ్వర థియేటర్‌లో ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ చేసి ట్రైలర్‌ను విడుదల చేసిన అనంతరం, పవన్ కళ్యాణ్ కటౌట్‌కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, "హరిహర వీరమల్లు ట్రైలర్ అద్భుతంగా ఉందని, చరిత్రను ఆధారంగా చేసుకున్న చిత్రాలు సమాజానికి అవసరమని" అన్నారు. ఈ చిత్రం భారీ విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ ఫిల్మ్స్ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు భారీగా పాల్గొన్నారు. బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# సింగారమ్మ తల్లి ఆలయా నిర్వాహకులపై దాడి దారుణం..

**- హైకోర్టు న్యాయవాది సూర్య నారాయణ డిమాండ్ - జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి..**

**- ప్రతి నెల డబ్బులు ఇవ్వాలని మల్లిసాల గ్రామానికి చెందిన కొందరు డిమాండ్**

**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్:**

గోకవరం మండలం మల్లవరం గ్రామంలో సింగారమ్మ తల్లి గుడి నిర్వాహకులు, అర్చకత్వం చేస్తున్న వారిపై దాడికి పాల్పడి వారి గృహాలను ధ్వంసం చేయడమే కాకుండా దేవుడి పూజా సామాగ్రి, బంగారం, వెండి ఆభరణాలు చోరీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయవాది అయినాపురపు సూర్య నారాయణ డిమాండ్‌చేసారు. ఈ మేరకు గురువారం ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయనతో పాటు గుడిలో అర్చకత్వం చేస్తున్న పసుపులేటి సింగారలక్ష్మి, వి.సీతా మహాలక్ష్మితో కలిసి మాట్లాడారు. సింగారమ్మ చింతగా పేరొందిన అది ప్రైవేటు ఆలయమే అయినప్పటికీ భక్తులు ఇటీవల భారీగా తరలివస్తున్నారని, అమ్మవారికి పూజలు చేస్తున్నారని తెలిపారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ ఆలయాన్ని తమ చేతిలో పెట్టుకోవాలనే దురుద్దేశ్యంతో ఏప్రిల్ 23వ తేదీ రాత్రి వట్టికూటి వీర్రాఘవమ్మ, పసుపులేటి సింగారలక్ష్మీపై దాడి చేసి గృహాలను, షాపులను కూల్చి వేసారని, బంగారం, వెండి సుమారు 25 లక్షల రూపాయల విలువైన వస్తువులను దోచుకుని పోయారన్నారు. దీనిపై గోకవరం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదన్నారు. దీనిపై తాము హైకోర్టులో జూన్ 20న రిట్ పిటిషన్ దాఖలు చేయగా విచారణ జరిపి తగిన చర్యలు





తీసుకోవాలని ఆదేశించిందన్నారు. దీనిపై బాధితులు మే 26న జిల్లా కలెక్టర్‌కు ఈ ఘటనపై ఫిర్యాదు చేసారని తెలిపారు. 1880 నాటి కాలంలో వారి ముత్తాత పసుపులేటి వెంకన్న, పసుపులేటి వీర్రాఘవమ్మ దంపతులు చింతచెట్టు కింద వెలగసిని సింగారమ్మ తల్లి అనే వనదేవతను అమ్మవారిగా ప్రతిష్టించి సుమారు 5 ఎకరాల అడవిని చదును చేసి ఆలయ ప్రాంగణంగా రూపొందించి వంశ పారంపర్యంగా ఆలయం వద్దనే నివాసాలు ఏర్పర్చుకుని పూజారులుగా, ట్రస్టీలుగా కొనసాగుతున్నారన్నారు. 2008లో పసుపులేటి వెంకట రమణ మృతిచెందగా వనదేవత వ్యవస్థాపకుల్కైన పసుపులేటి వెంకన్న వారసులుగా వీర్రాఘవమ్మ, సింగారలక్ష్మీ, మరణించిన ఇద్దరి కుమారుల భార్యలు కలిసి నలుగురు పూజారిణులుగా వ్యవహరిస్తూ నెలకు ఒకరి చొప్పున అర్చకత్వం చేస్తూ యాజమాన్యాన్ని సంరక్షించు కుంటున్నారన్నారు. ఈ గుడి ఆదాయంలో ప్రతీ నెల తమకు 10 వేల చొప్పున ఇవ్వాలని మల్లిసాల గ్రామానికి చెందిన కొందరు డిమాండ్ చేసారని దానికి వీరిద్దరు అంగీకరించకపోవడంతో కక్ష పెంచుకుని ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. పోలీసులు చర్యలు తీసుకోకుండా రాజకీయ వత్తిళ్ళ చేస్తున్నారని, కలెక్టర్ విచారణ జరిపించి ఆ ఆలయం నిర్వహణలో బయట వ్యక్తుల ప్రమేయం లేకుండా చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. బాధితులు మాట్లాడుతూ తమ దుస్తులు, సర్టిఫికెట్లు ఇతర వస్తువులు తగులబెట్టేసారని, తమకు ప్రాణహాని ఉందని, ఇప్పుడు కట్టుబట్టలతో రోడ్డున పడ్డామని ఆందోళన వ్యక్తం చేసారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల దృష్టికి తీసుకుని వెళ్లినా తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి గుడిని రక్షించాలని సింగారమ్మ తల్లి అర్చకులు, శ్రీ సింగారమ్మ తల్లి ట్రస్ట్ అసోసియేషన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. సమావేశంలో వట్టికూటి దుర్గా ప్రసాద్, వట్టికూటి జనార్ధనరావు, సీతామహాలక్ష్మి, ఆలమూరు ధనలక్ష్మి, పసుపులేటి శ్రీ వెంకట సూర్య చక్ర ధనుష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్లులను పరిశీలించిన జిల్లా ఎస్పీ...





**కాకినాడ సిటీ: విశ్వం వాయిస్ న్యూస్**

రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో హెలిప్యాడ్‌ను ,జేఎన్టీయూకేలో అతిథి గృహము మరియు సభా ప్రాంగణమును పరిశీలించి, అధికారులకు పలు భద్రతాపరమైన సూచనలను చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు, అతిథులు ఎలాంటి అసౌకర్యం ఎదుర్కోకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు వైస్ ఛాన్సలర్ ప్రసాద్, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ మోహనరావు, అదనపు ఎస్పి ఏఆర్ ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ డిఎస్పీ పాటిల్ మనీష్ దేవరాజ్, పెద్దాపురం డిఎస్పీ శ్రీ హరి రాజు మరియు కాకినాడ పట్టణ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపైకి వదిలితే వాటి యజమానులకు చట్టపరమైన చర్యలు తప్పవు...

**- ఇంద్ర పాలెం సబ్ ఇన్స్పెక్టర్**



**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్**

ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, పలు ప్రాంతాల్లో పశువుల యజమానులు తమ పశువులను ఎటువంటి జాగ్రత్తలూ లేకుండా రోడ్లపై విడిచిపెట్టడం వలన వాహనదారులకు మరియు పాదచారులకు ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. కావున పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై వదలకుండా తగిన సంరక్షణతో తమ స్వంత స్థలాల్లోనే ఉంచవలసిన అవసరం ఉంది అని ఎస్ ఐ తెలిపారు సదరు జాగ్రత్తలు తీసుకోకుండా, ఎవరైనా పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై స్వేచ్ఛగా వదిలిపెడితే, వాటి నుండి ప్రమాదం సంభవించినట్లయితే, వారిపై సెక్షన్ 281 బి ఎన్ ఎస్ %-% "నెగలిజెంట్ కండక్ట్ విత్ రెస్పెక్ట్ టూ అనిమల్") ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి ఇది ప్రజల ప్రాణభద్రతకి సంబంధించిన విషయంగా గుర్తించవలెను అని ఇంద్రపాలెం పోలీసులు తెలియజేసారు.

## హరిహర వీరమల్లు' ట్రైలర్ గ్రాండ్ రిలీజ్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' ట్రైలర్‌ను మూడు థియేటర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ సంఖ్యలో హాజరై వేడుకలు నిర్వహించారు. అమలాపురం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు అర్ డి యస్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అభిమాన సంఘాల నాయకులు యేడిద శ్రీను, నల్లా చిట్టిబాబు, నల్లా నాయుడు మెగా అభిమాన సంఘాల నాయకులు, అభిమానులు, పలువురు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. ట్రైలర్ విడుదల అనంతరం థియేటర్ వద్ద భారీ కేక్‌ను కోసి సంబరాలు జరిపారు. బాణాసంచా కాలుస్తూ అభిమానులు సందడి చేశారు. పవన్ కళ్యాణ్ పట్ల తమ అభిమానాన్ని వ్యక్తపరుస్తూ "హరిహర వీరమల్లు" సినిమా బ్లాక్‌బస్టర్ కావాలని ఆకాంక్షించారు.

## ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం... పిల్లి దంపతులు

**- 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**

**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్.**





ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని నియోజక వర్గ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు అన్నారు. వలసపాకల లోని తమ నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధికి అశ్రయించి దరఖాస్తు చేసిన 20 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 18 లక్షల విలువైన చెక్కులను కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కష్టాన్ని అర్థం చేసుకుంటూ ఆరోగ్య పరంగా ఎలాంటి భయం లేకుండా జీవించేందుకు ప్రభుత్వం నిస్వార్థంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో కొంతమంది గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు ఉండగా, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్సలు పొందారని చికిత్స అనంతరం వారికి వచ్చిన ఆర్థిక భారం నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరైందన్నారు. ఇది కేవలం చెక్కుల పంపిణీ కాదు, ఇది రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయమని ఎవరూ ఒకరికి అండగా లేకుండా నష్టంలో మిగలకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఆయన విజన్‌ను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి, ప్రతి లబ్ధిదారుని ఆదుకునే బాధ్యత మనందరిదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్య భద్రత కోసం కట్టుబడి ఉన్నారని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన వారందరికీ సత్వరంగా నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన పత్రాలు సమర్పించిన ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడటం మాకు బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సాయానికి వారు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, నియోజకవర్గ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోనేరు మురళిని పరామర్శించిన ఎమ్మెల్యే

**కొత్తపేట జూలై 3. విశ్వం వాయిస్ న్యూస్.**

తెలుగుదేశం సీనియర్ నాయకులు కోనేరు మురళిని గురువారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు.

మురళి కుమారుడు సుష్మంత్ వెంకట్ ఇటీవల స్వర్గస్తులవడంతో మురళి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అనంతరం సుష్మంత్ చిత్ర పటానికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే సత్యానందరావు వెంట తూర్పుగోదావరి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి అళ్ళ గోవింద్, సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు తదితరులు ఉన్నారు.



విశ్వం వాయిస్
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
శుక్రవారం 04 జూలై 2025
www.viswamvoice.com





# వ్యవసాయ యాంత్రీకరణ అందరికా...? లేక కొందరికా ...!?

- పథకాన్ని గుట్టుగా అమలు చేస్తున్నారా..?
- పథకం అమలుకు ముందు ప్రకటనలు ఇవ్వండి
- ఈ ఏడాది కౌలు రైతుల సమావేశాలు లేవేం...?
- ధాన్యం అమ్మి రెండు నెలలైనా నగదు ఇవ్వలేదేం...?

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ అమలు చేస్తోన్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం రైతులు అందరికీనా...? లేక కొందరికేనా...? పథకాన్ని ఎందుకు గుట్టుగా అమలు చేస్తున్నారూ... ? ఈ ఏడాది కౌలు రైతుల సమావేశాలను ఎందుకు నిర్వహించ లేదని శంఖవరం మండల మాజీ ఎంపీపీ శెట్టిబత్తుల కుమార్ రాజా ప్రశ్నలు మీద ప్రశ్నలను కురిపించారు. ఈ ప్రశ్నలకు ప్రభుత్వ అధికారుల నుంచి సమాధానం కరువైంది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించారు. మండలాధ్యక్షుడు పర్వత రాజబాబు అధ్యక్షతన ఎంపీడీవో లక్ష్మీరెడ్డి ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మండలంలోని 24 ప్రభుత్వ శాఖల ఏప్రిల్, మే, జూన్ నెలల ప్రగతి సమీక్షలో భాగంగా తొలుత వ్యవసాయశాఖ సమీక్ష మొదలైంది. తన శాఖ ప్రగతిని మండల వ్యవసాయ అధికారి పదాల గాంధీ వివరిస్తుండగా కుమార్ రాజా ప్రశ్నల వర్షం కురిపించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో రైతులకు పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లను రాయితీపై ప్రభుత్వం ఇస్తోంది. అయితే ఈ ఎన్.డీ.ఏ. ప్రభుత్వంలో గుట్టుగా ఇస్తున్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం రైతులు అందరికీ వర్తించదా...? కొందరికే వర్తిస్తుందాని కుమార్ రాజా ప్రశ్నించారు. దీనికి సభలో సమాధానం కరువైంది. పథకం అమలు చేసే ముందు రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ పత్రికా ప్రకటనలు ఇవ్వండి. అప్పుడు రైతులు అందరికీ తెలుస్తుందని కుమార్ రాజా సూచించారు. అలాగే... కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇచ్చేందుకు గ్రామ సభలను పెట్టారా. ఈ ఏడాది గ్రామ సభలను ఎందుకు పెట్టలేదు. ఎందుకు గుట్టుగా అమలు చేస్తున్నారని కుమార్ రాజా ప్రశ్నించారు. గ్రామ సభల నిర్వహణకు సరేనని గాంధీ అంగీకరించారు. ప్రభుత్వానికి ధాన్యం అమ్మి రెండు నెలలు ఔతోంది. దీనికి ప్రభుత్వం ఇంకా నగదును జమచేయలేదు. ఇప్పుడు వరి ఊడ్పుల సాగు కాలం మొదలై పోతోందని మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఈగల అప్పారావు, గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు ప్రశ్నించారు. అయితే దీనికి వ్యవసాయ అధికారి పదాల గాంధీ బదులిస్తూ... మే నెల 15 తేదీ లోపు ధాన్యం అమ్మిన వారికి సొమ్ములను చెల్లించినట్లు ప్రభుత్వం మాకు సందేశం పంపిందన్నారు. దీన్ని ఖరాఖండీగా ఖండిస్తూ మీరన్నట్టు నగదు జమ కాలేదు. కావాలంటే మీరే రైతులను అడిగి తెలుసుకోండని ప్రజాప్రతినిధులు తిప్పి కొట్టారు. అంతే కాకుండా... ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రాయితీపై రూ. 1,320 లకు అమ్మాల్సిన వరి విత్తనాలను రూ. 1,350 లకు అమ్ముతున్నారుటూ ఫిర్యాదు చేశారు. అందుకు గొంధికొత్తపల్లి సహకార సంఘాన్ని ఉదాహరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి అమ్మకూడదని గాంధీ బదులిస్తూనే., ప్రైవేటు కంపెనీలను బట్టి ధరలు ఉంటాయని బహిరంగ విఫణి ధరల గురించి చెప్పి గందరగోళానికి గురి చేసారు. సహకార సంఘాల్లో అధిక ధరలను ప్రశ్నిస్తే... అధిక ధరలపై చర్యలు తీసుకుంటామని చెప్పకుండా బహిరంగ మార్కెట్ ధరలు గురించి చెప్పడం వెనుక ఔచిత్యం ఏమిటో సభకు అర్థం కాలేదు. మండలంలోని కౌలు రైతులు అధికంగా ఉండటంతో గుర్తింపు కార్డుల నమోదుకు ఈ నెలాఖరు వరకూ అవకాశం ఉందని, ప్రీమియం చెల్లించి ప్రతీ రైతూ పంటల బీమా పథకంలో నమోదు చేసుకోవాలని గాంధీ సూచించారు. రైతు భరోసా పథకం సొమ్ములు బదలాయింపు ఆలస్యంపై సభికులు ప్రశ్నించగా ఈ నెలలో జమ అవుతాయని మండల వ్యవసాయ అధికారి పదాల గాంధీ బదులిచ్చారు. ఏరువాక పున్నమి వేడుకలు జరిగి, తొలకరించి, ఖరీఫ్ పంటకాలం మొదలై వరి నారు మడుల తయారీ పనులు జరుగుతున్నప్పటికీ కూడా ఈ ఆర్థిక సంవత్సరపు జిల్లా వ్యవసాయ రుణ ప్రణాళిక ఎంత...? అందులో మండల లబ్దిదార రైతాంగానికి ఏ మేరకు లబ్ధి చేకూరబోతోంది అన్న అంశాలను సభలో వ్యవసాయ అధికారి ప్రస్తావించక పోవడం, ప్రజాప్రతినిధులు సైతం ప్రశ్నించకపోడం దొందూ... దొందే... !



## పంట కాలవలలో మానవ మల, మూత్రాలు కలుషితం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

పంట కాలవలలో మానవ మల.మూత్రాలు. డ్రైనేజీ వాటర్ ను గొట్టాల ద్వారా కోనసీమ జిల్లా వ్యాప్తంగా పంట కాలువ లో కలిసేలా చేస్తున్నప్పటికీ. రెవెన్యూ. పంచాయతీరాజ్. ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు గురువారం అన్నారు. దివంగత సర్దార్ కాటన్ దొర కోనసీమ వాసులకు ఆనకట్ట ద్వారా తాగునీరు. పంట నీరు అందిస్తే. నేడు అధికారుల నిర్లక్ష్యం వల్ల మంచినీరు కలుషితం అవుతుందని. తద్వారా కోనసీమ వాసులు అనేకమంది కిల్లర్ డిసీస్ వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. వాటర్ కలుషితంతో 200 రకాల బ్యాక్టీరియాలు నీటిలో కలుస్తున్నాయని అన్నారు. సుప్రీంకోర్టు. హైకోర్టు లు ఇచ్చిన తీర్పుల ప్రకారం కాలువలలో వ్యర్థాలు కలుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని. ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు అధికారులు తీసుకోవడం లేదని అన్నారు. కోనసీమ ప్రాంతంలో బడుగు బలహీన మధ్యతరగతి ప్రజలు అనేకమంది ఉన్నారని. వారు కూడా మంచినీళ్లు కొనుగోలు చేసి తాగవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కార్పొరేట్ హాస్పటల్ యాజమాన్యాలతో స్థానిక అధికారుల కుమ్మక్కు అయ్యారేమో అని సందేహం కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మట్టపర్తి నాగేంద్ర. కుడిపూడి త్రినాధ రావు. దండుమెను రూపేష్. ముంగర ప్రసాద్ తదితరులు ఉన్నారు

## నియోజకవర్గ పరిశీలకులను నియమించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట జూలై 3. విశ్వం వాయిస్ న్యూస్.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 7 నియోజకవర్గాలకు ఏడుగురు పరిశీలకులను నియమించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఈ మీటింగ్ లో ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక పరిశీలకులను నియమించి వారి విధివిధానాలను క్లుప్తంగా తెలియజేసిన చిర్ల జగ్గిరెడ్డి నియామకాలు మండపేట నియోజకవర్గానికి పరిశీలకులుగా కటకంశెట్టి ఆదిత్యని, రామచంద్రపురం నియోజకవర్గాని కి పరిశీలకులుగా కుడిపూడి శ్రీనివాసరావుని, ముమ్మిడివరం నియోజకవర్గానికి పరిశీలకులుగా మాత మురళిని, అమలాపురం నియోజకవర్గం పరిశీలకులుగా పేరి శ్రీనివాస కామేశ్వరరావుని, పి గన్నవరం నియోజకవర్గానికి పరిశీలకులుగా పెన్మత్స చిన్న భద్ర రాజుని, రాజోలు నియోజకవర్గానికి పరిశీలకులుగా వంటేద్దు వెంకన్న నాయుడుని , కొత్తపేట నియోజకవర్గానికి పరిశీలకులుగా సిరిపురపు శ్రీనివాసరావుని నియమించడం జరిగిందని తెలియజేశారు.

# కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో ఎస్వీఆర్ 107 వ జయంతి వేడుకలు...

- ముఖ్య అతిథులుగా రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్....
- ఎస్వీఆర్ కి భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరతా...ఎంపీ సానా..
- పౌరాణిక పాత్రకి రారాజు రంగారావు... ఎమ్మెల్సీ పేరాబత్తుల...



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్**

విశ్వ నట చక్రవర్తి నటసార్వభౌముడు సామర్ల వెంకట రంగారావు 107 జయంతి వేడుకలు స్థానిక ఐదు బిల్డింగులు ఎస్వీఆర్ జంక్షన్ వద్ద, కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు, కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్, సంఘ గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథులుగా రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ విచ్చేసి ఎస్వీఆర్ కాంస్య విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వాసిరెడ్డి



ఏసుదాసు మీడియాతో మాట్లాడుతూ ఎస్విఆర్కి భారతరత్న ఇచ్చి గౌరవించాలని అన్నారు. రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ తప్పకుండా ఎస్ వి రంగారావుకు సముచితమైన స్థానం కల్పిస్తామని ప్రతి ఏటా ఎస్వీఆర్ అవార్డ్స్ పేరు మీదగా ఇచ్చేటట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అలాగే భారతరత్న వచ్చేటట్లు కేంద్ర దృష్టి కూడా తీసుకెళ్తా అన్నారు. ఎస్విఆర్ విగ్రహానికి రంగులు తదితర ఏర్పాట్లు మా సానా సతీష్ బాబు చారిటబుల్ ట్రస్ట్‌కి బాధ్యత వహించేటట్లు చూస్తానని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ పౌరాణిక జానపదాల్లో ఆనాడు ఎన్టీఆర్ ఏఎన్ఆర్ కి కూడా నటనలో మెలుకువలు నేర్పిన విశ్వ నట చక్రవర్తి నటనకే రారాజు ఎస్విఆర్ అని కొనియాడారు. అనంతరం కాపు సద్భావన సంఘం కార్యవర్గం ఇరువురిని సాలువతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో సద్భావన సంఘం కోశాధికారి రంగనాయకులు ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభి రామయ్య, సలాది మూర్తి వినాయక మాధవరావు అడపా ప్రకాష్ నాయుడు మాధవరపు తిరుమలరావు సలాది శ్రీనివాస్ బాబు జాయింట్ సెక్రెటరీ దామిశెట్టి శ్రీనివాస్ గొల్లపల్లి బాబి కొప్పిశెట్టి శ్రీను ఆర్ రాజా మీడియా ప్రతినిధి బిందాన సురేష్ వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్ ఏసు సోమేశ్వరరావు కుర్ర చంటిబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీలోకి చేరికలు

- జిల్లా ప్రెసిడెంట్ శాంత కుమారి



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని, భాస్కర టాకీస్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహిళలలు, యువకులు బీజేపీలో చేరుతున్నారని జిల్లా ఇంచార్జి గంగయ్య, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మటం శాంతకుమారి అన్నారు. గురువారం కూనవరం మండల కేంద్రంలోని విజయ భాస్కర్ టాకీస్ లో నియోజకవర్గ కో కన్వీనర్ కారం దారయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు జిల్లా అధ్యక్షులు మఠం శాంతకుమారి, జిల్లా ఇంచార్జి గంగయ్య పాల్గొని ప్రసంగించారు. నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా నాలుగవ స్థానంలో నిలబెట్టిన ఘనత మోదీ కి దక్కుతుందని అన్నారు. అన్ని రంగాల్లో దేశం ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు.ఎటపాక మాండలం గొమ్ముకొత్తగూడెం, చలంపాలెం, కొత్తూరు నారాయనపురం అయ్యవారిపేట, రాఘవాపురం, నల్లకుంట, కుసుమనపల్లి గ్రామలనుండి మోదుగు పెరమయ్య, శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుంజం వీర వెంకట సత్యనారాయణమ్మ తో పాటు ఆమె సారథ్యంలో 420 మంది కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల రామారావు, జిల్లా నాయకులు పాయం వెంకయ్య, బొల్లా ప్రసాద్,చింతా దుర్గారావు, మోదుగు పెరమయ్య, రమణా రెడ్డి, సుప్రజ, నోముల సత్యనారాయణ, పవన్, కృష్ణార్జునరావు ముత్యల రాంబాబు, వెంకట రమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలేకుర్రులో సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభించిన టిడిపి నేతలు...



**తాళ్ళరేవు,విశ్వంవాయిస్ న్యూస్:**

కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పోలేకుర్రు పంచాయతీ లో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించారు. స్థానిక నాయకులతో కలిసి వార్డు పరిధిలోని ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందాయా లేదా అని క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు ప్రజల నుంచి వివరాలు సేకరించారు. ఒకవేళ ఎవరికైనా ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ పథకాలు అందలేకపోయినట్లైతే దానికి కావలసిన డాక్యుమెంట్లు వివరాలను నాయకులు తెలియజేశారు. ప్రభుత్వం త్వరలో ఇంకా అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు వివరాలు తెలియజేసి అవగాహన కల్పించారు . తల్లికి వందనం పథకంలో అర్హులైన వారందరికీ తమ అకౌంట్లో డబ్బులు పడ్డాయా లేదా, అర్హులైయుండి పథకంలో భాగంగా ఎకౌంట్లో జమ కాలేని వారికి కావలసిన డాక్యుమెంట్లు సమర్పించి దరఖాస్తు చేసుకునే విధంగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళరేవు మండలం ఎస్సీ సెల్ నాయకులు జక్కల ప్రసాద్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్లమూరి సతీష్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సాధనాల వెంకట శివరామకృష్ణ, సాధనాల ప్రసాద్, పోల్నాటి సుభాష్, దున్న సింహాద్రి, జె ఈశ్వరరావు, పంచాయతీ పరిధిలోని సుంకటరేవు నాయకులు, జై భీమ్ పేట కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం...

- సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ...



**మండపేట టౌన్. విశ్వం వాయిస్ న్యూస్...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యేలా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం మండపేట పట్టణంలో 4,5,10 వార్డులలో మధ్యాహ్నం ఇప్పనపాడు గ్రామంలో స్థానిక నాయకులతో కలసి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకొని ప్రభుత్వ పథకాలు వివరించారు.


వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఇచ్చిన మాట నిలుపుకున్న ఘనత కూటమి ప్రభుత్వందని ఆయన అన్నారు. ప్రజల అభిప్రాయం లేని పాలన ఉండ కూడదని, ప్రజల సమస్యలు సావదానంగా తెలుసుకొని పరిష్కరించే ప్రక్రియకు ఇది మొదటి మెట్టు అని తెలిపారు. వయోవృద్ధులు, మహిళలు, యువత అందరితో ముచ్చటించి వారి అభిప్రాయాలు నమోదు చేసుకుంటామన్నారు.

పాలనలో ప్రజల భాగస్వామ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తమ పాలనలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని సంకల్పించిందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ చుంద్రు శ్రీ వరప్రకాష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇది గమనించారా..

# పవన్ హరిహర వీరమల్లు ట్రైలర్‌లో మోదీ డైలాగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎన్నో రోజులుగా హరిహర వీరమల్లు సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్లుగా కొనసాగుతున్న ఈ మూవీ షూటింగ్ ఎట్టకేలకి పూర్తైంది. అయితే పలుమార్లు వాయిదా పడిన ఈ మూవీ ఎట్టకేలకు జూలై 24న విడుదల కానుంది. క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కొంత భాగం షూటింగ్ పూర్తయ్యాక ఈ చిత్రం నుంచి క్రిష్ తప్పుకున్నారు. ఏఎం రత్నం, దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ కళ్యాణ్ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం ఇదే కావడం విశేషం. కొద్ది సేపటి క్రితం మూవీ ట్రైలర్ విడుదల చేయగా, ఇది ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా పెంచింది. 2 నిమిషాల 57 సెకన్ల నిడివితో ట్రైలర్ రిలీజ్ అయింది. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం.. ఈ దేశ శ్రమ బాద్షా పాదాల కింద నలిగిపోతున్న సమయం.. ఒక వీరుడి కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం అంటూ వాయిస్ ఓవర్ తో ట్రైలర్ మొదలవుతుంది. ఆ తర్వాత ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ ఎలాంటి అరాచకాలు చేస్తారో చూపిస్తారు. ఈ భూమ్మీద ఉన్నది ఒక్కటే కోహినూర్.. దాన్ని కొట్టి తీసుకురావడానికి తిరుగులేని రామబాణం కావాలి అని తనికెళ్ళ భరణి డైలాగ్ చెప్పినప్పుడు గుర్రాన్ని ఛేజ్ చేస్తూ పవన్ పవర్ ఫుల్ ఎంట్రీ ఇవ్వడం ఫ్యాన్స్‌కి గూస్ బంప్స్ తెప్పించింది. ఇప్పటి వరకు మేకల్ని తినే పులుల్ని చూసి ఉంటారు.. ఇప్పుడు పులుల్ని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ పవన్ చెప్పే డైలాగ్ ట్రైలర్ లో హైలైట్. చివర్లో బాబీ డియోల్ ఆంధీ వచ్చేసింది అని పవన్ ని తుఫాన్ తో పోల్చడం మరో హైలైట్. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ..పవన్ నహీ.. ఆంధీ హై అని మాట్లాడిన విషయం తెలిసిందే. ఇప్పుడు మోదీ చెప్పిన డైలాగ్ పవన్ సినిమాలో వినిపించడంతో ఈ డైలాగ్‌ని తెగ వైరల్ చేస్తున్నారు.







# సుహాస్ రామా... భలే ఛాన్సు భామా



జూలై 11 విడుదల కావాల్సిన అనుష్క ఘాటీ మళ్ళీ వాయిదా పడటం దాదాపు ఫిక్స్. ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు బ్యాలన్స్ ఉండటం వల్లే రేసు నుంచి తప్పుకున్నట్టు ఫ్రెష్ అప్డేట్. అందుకే ప్రమోషన్లు చేయకుండా సైలెంట్ గా ఉన్న యువి క్రియేషన్స్ మొత్తం వర్క్ అయ్యాక కొత్త డేట్ మీద నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇదిలా ఉండగా ఘాటీ వాయిదా సుహాస్ కు చాలా పెద్ద ప్లస్ కానుంది. ఎందుకంటే తన కొత్త సినిమా ఓ భామ అయ్యో రామా జూలై 11నే వస్తోంది. ప్రమోషన్లు చేస్తున్నారు, ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. మొన్న మహా న్యూస్ ఛానల్ మీద దాడి జరిగినప్పుడు సుహాస్ అక్కడే ఉన్నాడు. చాలా పోటీగా మారుతుందనుకున్న ఘాటీ తప్పుకోవడంతో ఓ భామ అయ్యో రామా మీద ఆడియన్స్ అటెన్షన్ వెళ్ళిపోతుంది. అసలే సోలోగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న సుహాస్ ఆశలన్నీ దీని మీద ఉన్నాయి. రైటర్ పద్మభూషణ్ తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దొరకలేదు. ఎప్పుడో ఒప్పుకుని చేసిన గొర్రె పురాణం, శ్రీ రంగనీతులు లాంటివి దారుణంగా ఫ్లాప్ కాగా అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు కొంత పర్వాలేదనిపించుకుంది. దిల్ రాజు నిర్మించిన జనక అయితే గనక మీద నమ్మకంతో సుహాస్ ఓవర్సీస్ హక్కులు కొంటే అదేమో ఇంకో సూపర్ ఫ్లాప్ చేతిలో పెట్టి కష్టం, నష్టం రెండూ మిగిల్చింది. ఆర్టిస్టుగా ఎంత బిజీగా ఉన్నా సుహాస్ సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఓ భామ అయ్యో రామా కంటెంట్ చూస్తుంటే మంచి ఎంటర్ టైన్మెంట్ ఉన్నట్టే అనిపిస్తోంది. కాకపోతే బజ్ లేని ఇలాంటి టైంలో వసూళ్లు రావాలంటే పాజిటివ్ టాక్ చాలా కీలకం. అందులోనూ బాక్సాఫీస్ కొంచెం అప్ అండ్ డౌన్ లో ఉంది. కుబేర హిట్టయినా కన్నప్ప ఆశించిన స్థాయిలో దూసుకెళ్లడం లేదు.తమ్ముడు ఫలితం ఎల్లుండి వస్తుంది. ఈ నేపథ్యంలో ఓ భామ అయ్యో రామా కనక క్లిక్ అయితే థియేటర్ ఆడియన్స్ వస్తారు.సుహాస్, కీర్తి సురేష్ జంటగా నటించిన ఉప్పు కప్పురంబు జూలై 4 నేరుగా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కాబోతోంది.



# ఆ తేడా పట్టించుకోను.. ‘తమ్ముడు’తో నా డ్రీమ్ నెరవేరింది

ఇంటర్నెట్ డెస్క్: ‘చూసీ చూడంగానే’ తెలుగు ప్రేక్షకులకు నచ్చేసింది. ‘మిడిల్‌క్లాస్ మెలోడీస్’లో సంధ్యగా, ‘స్వాతిముత్యం’లో భాగ్యలక్ష్మిగా సాఫ్ట్‌గా కనిపించి.. ఇప్పుడు చిత్రగా యాక్షన్ చూపించేందుకు సిద్ధమైంది. ఆ నటి ఎవరో కాదు వర్ష బొల్లమ్మ ‘తమ్ముడు’లో పవర్‌ఫుల్ పాత్ర పోషించిన ఆమె ఆ మూవీ విశేషాలను మీడియాతో పంచుకుంది. నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు తెరకెక్కించిన చిత్రమిది. సప్తమీ గౌడ, లయ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కానుంది. వర్ష చెప్పిన సంగతులివీ.. “శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ఇంతకుముందు ‘జాను’ సినిమాలో నటించా. లుక్ టెస్ట్ చేసి ‘తమ్ముడు’లో ఎంపిక చేశారు. శ్రీరామ్ వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుందని, ఇబ్బంది అయితే చెప్పమని అన్నారు. దాన్ని సవాలుగా తీసుకుని చేస్తానని చెప్పా. అలా చిత్ర పాత్రలో నటించే అవకాశం వచ్చింది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసే క్యారెక్టర్ చిత్రది. నేను నిజ జీవితంలో అందుకు పూర్తి భిన్నం” “హీరో క్యారెక్టర్ జైకి, చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. ఈ రెండు పాత్రల మధ్య అనుబంధం అందరినీ ఆకట్టుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది. ‘బిగిల్’ తర్వాత శారీరకంగా ఎక్కువ కష్టపడిన సినిమా ఇదే. తమ్ముడు’ టైటిల్ ఈ కథకు సరిపోతుంది. పవన్ కల్యాణ్ సూపర్ హిట్ మూవీ టైటిల్‌తో మా సినిమా తెరకెక్కడం ఆనందంగా ఉంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన లయ ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకం. సెట్స్‌లో ఆమె మాతో ఎన్నో విషయాలు పంచుకునేవారు” “సహజత్వం కోసం మారేడుమిల్లి అడవిలో చిత్రీకరణ చేశాం. పాత్రను బట్టి లయ చెప్పులు లేకుండా నటించారు. దీంతో రోజూ గాయాలయ్యేవి. అయినా ఆమె ఉత్సాహంగా షూటింగ్‌లో పాల్గొనేవారు. నితిన్ చాలా సరదాగా ఉంటారు. జోక్స్‌తో ఆయన్ను నేను విసిగించేదానిని” “హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ అనే తేడాను నేను పట్టించుకోను. ‘వర్ష బాగా పెర్ఫామ్ చేసింది’ అనే పేరు తెచ్చుకుంటే చాలు. ఈ విషయంలో నిత్యా మేనన్ స్ఫూర్తి. ప్రస్తుతం ‘కానిస్టేబుల్ కనకం’ వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నా. మరో సిరీస్ టైటిల్ ఖరారు కాలేదు. రెండు సినిమాల వివరాలు త్వరలో చెబుతా. సైకో కిల్లర్ క్యారెక్టర్ ప్లే చేయాలన్నది నా డ్రీమ్” అని చెప్పారు.



# హీరోలు కలవకుండా వార్ 2 ప్రమోషన్లు

అదేంటి అంత పెద్ద ప్యాన్ ఇండియా మల్టీస్టారర్ ప్రమోషన్లలో హీరోలు కలవకపోవడం ఏమిటని అనుకుంటున్నారా. అసలు మెలిక ఇక్కడే ఉంది. ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న వార్ 2 కోసం యష్ రాజ్ ఫిలింస్ ఒక వెరైటీ స్ట్రాటజీ వేస్తోంది. అదేంటంటే పాతిక రోజుల పాటు జరిగే ప్రమోషన్లు, ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో ఎక్కడా జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి పాల్గొనరట. ఏదైనా, ఎక్కడైనా సరే విడివిడిగానే కనిపిస్తారు. ఎంత పెద్ద మీడియా అడిగినా సరే సపరేట్ గా వస్తారు తప్పించి చేతుల్లో చేతులు వేసుకుని మాత్రం కాదు. నిర్మాత ఆదిత్య చోప్రా సెంటిమెంట్ ప్లస్ పద్ధతి ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారట. గతంలో వార్ టైంలో కూడా హృతిక్, టైగర్ శ్రోఫ్ లకు సైతం ఇదే ఫాలో అయ్యారు. సక్సెస్ మీట్ నుంచి ఇద్దరినీ కలిపారు. ఇక వార్ 2 విషయానికి వస్తే మొదటిసారి ఒక క్రేజీ కాంబినేషన్ తెరకెక్కింది కాబట్టి దాన్ని పదే పదే టీవీలు, యూట్యూబ్ లో చూపిస్తూ ఉంటే బిగ్ స్క్రీన్ మీద చూసేనాటికి థ్రిల్ తగ్గిపోతుందని యష్ అధినేత ఆలోచనట. ఒకేసారి థియేటర్ కు వచ్చాక వాళ్ళ కలయికను చూసినప్పుడు కలిగే కిక్కుని ముందుగానే చంపకూడదనే ఉద్దేశంతో ఇలా ప్లాన్ చేశారన్న మాట. ఒకరకంగా చెప్పాలంటే రాజమౌళికి రివర్స్ ప్లాన్. ఆర్ఆర్ఆర్ కోసం ఆయన ఇద్దరు హీరోలను దేశమంతా తిప్పడం చూశాం. కూలీ నుంచి చాలా పెద్ద కాంపిటీషన్ ఎదురుకుంటున్న వార్ 2 తెలుగు రాష్ట్రాల హక్కులను సితార ఎంటర్ టైన్మెంట్స్ సొంతం చేసుకోవడంతో ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. దేవర తరహాలో థియేటర్లు బాగా దక్కుతాయని వాళ్ళ నమ్మకం. ఏపీ తెలంగాణ కలిపి సుమారు 80 కోట్లకు డీల్ జరిగిందనే టాక్ ఉంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com